ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 10TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 310 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 10 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 310 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మున్సిపల్ ఎన్నికల వేళ...

### రెండ్రోజులు పాటు మద్యం దుకాణాలు బంద్



హైదరాబాద్,ఫిబ్రవరి9 మద్యం ప్రియులకు మున్సిపల్ ఎన్నికలు షాక్ ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కీలక ప్రకటన చేసింది. రెండు రోజుల వైన్స్ బంద్ కానున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకు న్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమవుతోంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. 13 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఆయా మున్సిపాలిటీల

➢ 2వ పేజిలో..



# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

- 116 మున్సిపాలిటీలు ,7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం
- 11న పోలింగ్‌కు ఎన్నికలసంఘం సర్వం ఏర్పాట్లు

హైదరాబాద్,ఫిబ్రవరి9 అక్షరం న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్నాయి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది. వీరితో పాటు మరో 640 మంది ఇతర ఓటర్లు కూడా తమ ఓటు హక్కును

➢ మిగతా 2వ పేజిలో..

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు
- మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి9 అక్షరం న్యూస్): మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్

➢ మిగతా 2వ పేజిలో..



# మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

- రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం
- ఎన్నికల ప్రచార సభలో డిప్యూటి సిఎం భట్టి

ఖమ్మం,ఫిబ్రవరి9 మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

➢ మిగతా 2వ పేజిలో..

# స్పీకర్ తీరుపై విపక్షాల అసంతృప్తి

- అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టే యోచన
- ఖర్గేతో వివిధ పక్షాల నేతల భేటీలో చర్చ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి9 పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు సజావుగా సాగకపోవడంతో ఇటు అధికార పక్ష సభ్యులు, అటు విపక్ష సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గందరగోళ పరిస్థితుల మధ్య ఉభయసభల కార్యకలాపాలకు తరచు అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడేందుకు అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే యోచనలో విపక్షాలు ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్టు చెబుతున్నారు. విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆప్రకారం బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బడ్జెట్ తొలి విడత సమావేశాలు

➢ మిగతా 2వ పేజిలో..



# రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే

- పాలన చేతకాక...హామీలను అటకెక్కించారు
- హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం
- భూపాలపల్లి ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి9 అక్షరం న్యూస్) రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు. మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని

➢ మిగతా 2వ పేజిలో..

# రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం

- 420 హామీలు ఇచ్చి ఒక్క హామీనీ అమలు చేయలేదు
- మెదక్ పర్యటన అంటూనే వణుకుతున్న రేవంత్
- దుబ్బాక ప్రచారంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్ధిపేట,ఫిబ్రవరి9 రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే విమర్శించారు. 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. మెదక్ రావాలంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని హరీశ్‌రావు అన్నారు. అన్ని జిల్లాలు తిరుగుతున్న రేవంత్ రెడ్డి ఉమ్మడి మెదక్‌కు వచ్చేందుకు

➢ మిగతా 2వ పేజిలో..



# రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

.మున్సిపల్ ఎన్నికల తరవాత పన్నుపోటు .సిఎం రేవంత్‌పై ఎంపి డికె ఆరుణ ఆరోపణలు

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి,ఫిబ్రవరి9 రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

➢ మిగతా 2వ పేజిలో..

# ముగిసిన జిహెచ్ఎంసి పదవీకాలం

### మేయర్ విజయలక్ష్మికి సన్మానం

హైదరాబాద్,ఫిబ్రవరి9 నగర కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితో ఐదేళ్లలో నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. తన పదవి కాలంలో కమిషనర్,

➢ మిగతా 2వ పేజిలో..

## మున్సిపల్ ఎన్నికల వేళ..

➢ మొదటి పేజీ తరువాయి

పరిధిలోని మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 9వ తేదీ నుంచి సాయంత్రం 5 గంటల నుంచి 11 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల, ఆబ్కారీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా 13వ తేదీ వరకు ఫలితాల నేపథ్యంలో వైన్స్, బార్లు మూసివేయనున్నారు. మరోవైపు.. సోమవారంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సాయంత్రానికి మైకులు మూగబోయాయి. గతానికి భిన్నంగా ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధ వాతావరణాన్ని తలపించాయి. వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఒకరిపై మరొకరు పై చేయి సాధించాలన్న పట్టులతో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలతో పాటు ఆయా పార్టీల నుంచి రెబల్స్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్దులు ప్రచారంలో మునిగి తేలారు. ర్యాలీలు, డప్పు చప్పుళ్లు, డీజే పాటల మోతలతో ప్రచారాన్ని హోరెత్తించారు. చివరి రోజు సుడిగాలి పర్యటనలకు నేతలు సిద్ధం అయ్యారు.

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

➢ మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ముగిసిన జిహెచ్ఎంసి పదవీకాలం

➢ మొదటి పేజీ తరువాయి

అధికారులు అందించిన సహకారాన్ని మరువలేనని చెప్పారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం నిర్వహించారు. ఎజెండా అంశాల్లోని 9 ప్రతిపాదనలకు, 11 అదనపు అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇటీవల అహ్మదాబాద్, రాజ్‌కోట్ పురపాలక సంఘాల్లో మేయర్ ఆధ్వర్యంలో పర్యటించిన కార్పొరేటర్ల బృందం.. అక్కడ గుర్తించిన ఉత్తమ విధానాలతో కూడిన సమగ్ర అధ్యయన నివేదికను కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు అందజేసింది. స్టాండింగ్ కమిటీ ఆమోదించిన పనులు పూర్తి చేస్తామని కర్ణన్ తెలిపారు. కార్పొరేటర్లు లేవనెత్తిన ప్రజా సమస్యలను చాలా వరకు పరిష్కరించామని వెల్లడించారు. ఈ సందర్భంగా మేయర్ పదవీకాలం పూర్తి కావడంతో విజయలక్ష్మిని ఆమె ఛాంబర్‌లో సన్మానించారు.

## స్పీకర్ తీరుపై విపక్షాల అసంతృప్తి

➢ మొదటి పేజీ తరువాయి

జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13తో ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2 వరకూ జరుగుతాయి. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్పీ) తదితరల పార్టీల ఎంపీలు ఈ సమావేశంలో పాల్గొన్నట్టు సమాచారం. మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దాడికి సిద్ధమయ్యామంటూ తమపై అసత్య ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఖండించారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తాము నిరసన తెలిపామని, హింసకు దిగాలని తాము అనుకోలేదని, విపక్షాలను ఎదుర్కొనే ధైర్యం ప్రధానికి లేకపోవడం వల్లే భయపడి సభకు రాలేదని మహిళా ఎంపీలు ఆ లేఖలో పేర్కొన్నారు. లోక్‌సభ స్పీకర్ నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. ఎంపిక చేసి మరీ 8 మంది విపక్ష ఎంపీలపై సస్పెన్షన్ వేటు వేశారని, మాజీ ప్రధానులపై బీజేపీ ఎంపీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ జోతిమణి, పలువురు మహిళా ఎంపీలు ఈ లేఖపై సంతకాలు చేశారు.

## రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

➢ మొదటి పేజీ తరువాయి

రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళ్తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు

చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు.పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

## రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

➢ మొదటి పేజీ తరువాయి

ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ఎ÷-లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

➢ మొదటి పేజీ తరువాయి

వినియోగించుకోనున్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,195 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల కోసం 16,031 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశారు. పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 1,379 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు (ఖీక్ష), 1,547 మంది సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. క్షేత్రస్థాయిలో 9,560 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఖక్ష), 31,428 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరచడానికి 137 స్టాం÷-రగ్ రూమ్‌లు, ఫలితాల లెక్కింపు కోసం 136 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. సుమారు 25,000 మంది పోలీసు సిబ్బందితో రాష్ట్రవ్యాప్తంగా నిఘా పెంచారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ సదుపాయాన్ని కల్పించారు. దీని ద్వారా ఎన్నికల సంఘం అధికారులు నేరుగా పోలింగ్ సరళిని పర్యవేక్షించవచ్చు. మొత్తం 12,993 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో చూడాలి.ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన తర్వాత, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఫిబ్రవరి 14న మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లతో పాటు మున్సిపల్ చైర్మన్ , డిప్యూటీ చైర్మన్ల ఎన్నిక ప్రక్రియ జరుగుతుంది. చివరగా ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, ప్రత్యేక సమావేశంతో ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

## రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే

➢ మొదటి పేజీ తరువాయి

బరాబర్ అడుగుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ వెంటపడుతూనే ఉంటామని తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో గెలిస్తే కల్యాణలక్ష్మి డబ్బులతో పాటు తులం బంగారం ఇస్తానని అబద్దాలు చెప్పిండని అన్నారు. కానీ ఇప్పుడు మొఖం బాగోలేక అద్దం పగులగొట్టినట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్‌లోనే రైతుబంధు పడేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఫిబ్రవరి వచ్చినా రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ తెలిపారు. నువ్వు పెట్టినవా తీసేయడానికి.. రెండేళ్లలో ఈ పొట్టోడు ఏం పీకిండని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే నీ వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాను తెచ్చింది అభివృద్ధి చేసింది కేసీఆర్ అని తెలిపారు. సింగరేణి కాంట్రాక్టులను రేవంత్ రెడ్డి తన బామ్మర్దికి కట్టబెట్టిండని పేర్కొన్నారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టామని ఫేక్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో ఆధారాలు ఉండకూడదని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో నిప్పు పెట్టి తగులబెట్టారని మండిపడ్డారు. తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని గల్లా పట్టుకుని అడగండని ఓటర్లకు పిలుపునిచ్చారు. తులం బంగారం ఎప్పుడిస్తావని అడగాలన్నారు. రేవంత్ రెడ్డికి ఓటుతోనే కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. బూతుల ముఖ్యమంత్రికి పోలింగ్ బూత్‌లోనే బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అన్ని వార్డుల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇదిలావుంటే అసలు కాంగ్రెస్ వాళ్లు మసకబడితే నకిలీ తెలుగుదేశపోడు ముఖ్యమంత్రి అయ్యిండని రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లిలో కేటీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అసలైన కార్యకర్తలు, నాయకులకు విలువ లేదన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వాళ్ల మీద పెత్తనం చేసుకో అంతే కానీ కేసీఆర్‌ను ఒక్క మాటంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు.

## రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం

ముఖం లేదని విమర్శించారు.ఇక్కడ హరీశ్‌రావు ఉన్నాడని భయపడుతున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చారు.. కానీ రేవంత్ పాలన అంత తుస్సే అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీలో హరీశ్‌రావు పర్యటించారు. చెల్లాపూర్ వార్డులో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణను తెచ్చిన కేసీఆర్‌ను రేవంత్ తిడుతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చి అభివృద్ధి పథకాలు అమలు చేయడం కేసీఆర్ తప్పా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావని.. పథకాలు అమలు చేస్తే వస్తాయని హితవుపలికారు. బూతులు మాట్లాడే రేవంత్‌కు పోలింగ్ బూత్‌లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పంద్రాగస్టుకల్లా రుణమాఫీ పూర్తి చేస్తానని దేవుళ్లపై రేవంత్ రెడ్డి ఒట్లు పెట్టిండని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, గ్యారంటీలు, గారడీలపై మెదక్ ప్రజలు నిలదీస్తారని ఇటువైపు చూడటం లేదని పేర్కొన్నారు. మెదక్‌లో రేవంత్ రెడ్డి ఒక్క వార్డులో కూడా గెలవడని తెలిపారు. రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ లేదు కానీ.. స్కామ్ క్యాలెండర్ అయితే ఇచ్చిండని విమర్శించారు. ప్రతి నెల ఏదో ఒక కుంభకోణం తెరపైకి తీసుకొచ్చాడని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి సురుకుపెట్టాలని అన్నారు. దుబ్బాక ఓటర్ల

దెబ్బకు రేవంత్ రెడ్డికి దిమ్మ తిరగాలని అన్నారు. అలా కాకుండా కాంగ్రెస్‌కే ఓటేస్తే.. పథకాలు ఎగబెట్టినా నాకే ఓట్లు వేశారని రేవంత్ రెడ్డి అంటారని తెలిపారు. దుబ్బాకలో కాంగ్రెస్ ఏదైనా అభివృద్ధి చేస్తే చూపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో డబ్బులు పంచి గెలవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలు, అభివృద్ధితో పోలిస్తే ఈ డబ్బులు ఎంత అని ప్రశ్నించారు. దుబ్బాకలో బడి కట్టింది.. గుడి కట్టింది.. ఆస్పత్రి కట్టింది కేసీఆర్ అని గుర్తుచేశారు. రెండేళ్లలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. దుబ్బాకను ఇంకా అభివృద్ధి చేసే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి నోరు విప్పితే బూతులు తప్ప మంచిమాట రాదని అన్నారు. కేసీఆర్ హయాంలో భూముల విలువ పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు.

## మున్సిపల్ ప్రచారంలో చెమటోడ్చిన నేతలు

- సిఎం సహా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేల ప్రచారం
- బిజెపి నుంచి రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్రమంత్రులు
- బిఆర్ఎస్‌లో అంతా తామే అయిన కెటిఆర్, హరీష్ రావు

హైదరాబాద్, ఫిబ్రవరి,ఫిబ్రవరి9 మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వంలో అన్ని పార్టీల నేతలు చెమటోర్చారు. చివరి రోజుల ఆయా ప్రాంతాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, విపక్ష నేతలు సుడిగాలి పర్యటనలు చేపట్టి ప్రచారంలో పైచేయి సాధించాలని చూశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులు సైతం ప్రచారంలో బిజీగా గడిపారు. సోమవారం సాయంత్రం ప్రచారం ముగియనుండడంతో ప్రరచారాన్ని ఉరుకులు పెట్టించారు. ఆయాచోట్ల కాంగ్రెస్ , బిజెపి, బిఆర్ఎస్ నేతలు తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సపల్ కేంద్రాల్లో ప్రతిష్ఠాత్మక ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అభ్యర్థులు పట్టణ ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు తమదైన శైలిలో ప్రచారం చేపట్టారు. మరోవైపు అమలుకాని కాంగ్రెస్ హామీలను ఎండగడుతూ బిఆర్ఎస్ నేతలు ముందుకు సాగారు. అన్ని పార్టీల వాళ్లు ర్యాలీలతో హోరెత్తించారు..గడపగడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యంగా మహిళలకు బొట్టుపెట్టి తమ పార్టీ విధానాలను వివరిస్తూ ఓట్లు అడగడం విశేషం. బిఆర్ఎస్ అగ్రనేతలైన కేటీఆర్, హరీశ్‌రావు ప్రచారపర్వాన్ని తమ భుజాన వేసుకున్నారు. కారుకు ఓటేసి మోసపూరిత కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిస్తూ ముందుకుసాగారు. సిఎం రేవంత్ సహా మంత్రులు పలు చోట్ల ప్రచారంలో కనిపించారు. బిజెపిలో ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిష్ రెడ్డి, అధ్యక్షుడు రాంచంద్రరావు సహా ఎంపిలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేపట్టారు. గతంలో ఎప్పుడూ లేనంతగా బిజెపి కూడా ప్రచారంలో దూకుడు ప్రదర్శించింది. బల్దియాల్లో జరిగిన ప్రచార సభల్లో పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి ఓటర్లతో మమేకమయ్యారు. మహిళలు, యువతతో ముచ్చటించి సమస్యలసు తెలుసుకున్నారు. ప్రచార

ర్యాలీల్లో పాల్గొని క్యాడర్‌లో జోష్ నింపారు. అన్ని పార్టీలు మున్సిపాలిటీల వారీగా ఇన్‌చార్జిలను నియమించి పక్కా ప్రణాళికతో క్యాంపెయిన్‌ను హోరెత్తించారు. ÷ూష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సభలకు జనం నుంచి మంచి స్పందన కనిపించింది. ఇప్పటికే అన్ని ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ సహా బీజేపీ, కాంగ్రెస్ అగ్రనేతలు తమ అభ్యర్థుల తరఫున జోరుగా ప్రచారం చేపట్టారు. సోమవారం పలు జిల్లాల్లోని బల్దియాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పలు జిల్లాల్లోని మున్సిపాలిటీలను చుట్టేశారు. అలాగే మెజార్టీ మంత్రులు తమ నియోజకవర్గాల పరిధిలోని బల్దియాల్లోనే మకాంవేసి ఓట్లు అభ్యర్థించారు. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సైతం పలు మున్సిపాలిటీల్లో ప్రచారం సాగించారు. మున్సిపల్ ప్రచారపర్వంలో బీజేపీ కూడా ముందంజలో ఉంది.ఆ పార్టీ అభ్యర్థుల తరఫున కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. ఆ పార్టీ ఎంపీలు అర్వింద్, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ తమ నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలను చుట్టేశారు. సంకల్ప యాత్రల పేరిట ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పార్టీ మహామహులు ప్రచారం సాగించారు.

# చివర రోజు జోరుగా ప్రచారం

**-చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు...**
**-అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా :**
**-కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు..**
**-20,6, 13, 7, 9, డివిజన్ అభివృద్ధికి నిధులు తెచ్చే భాద్యత మాది..**
**అభివృద్ధికి పట్టం కట్టాలంటే మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి...**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 వైరా (అక్షరం న్యూస్)**

వైరా మున్సిపాలిటీలోని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 20 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిని ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు, ఆరో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ,
ఏడో వార్డు పణితి సైదులు,13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని ముళ్లపాటి విజయలక్ష్మి సీతారాములు, 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కట్ల సంతోష్ కుమార్ అభ్యర్థులు చివరి రోజు ఉదృతంగా ప్రచారం నిర్వహించారు. వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పాలన వచ్చాక అన్ని వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, నిర్మాణం చేస్తాము అని తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 2 సంవత్సరాల్లో స్థానిక ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ నెత్రుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని, ప్రతి పేదవాడికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తున్నామని తెలియజేశారు. సంక్షేమం అభివృద్ధిని చూసి ఓటేయ్యమని. భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. అభివృద్ధికి పట్టం కట్టాలంటే మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు.
ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ఏం పి రఘురాం రెడ్డికి ఎస్ఐఓ మెమోరాండం.

**యువత విద్య, ఉపాధి విషయాలపై దృష్టి పెట్టాలి.**
**ఎస్ ఐ ఓ రాష్ట్ర కార్యదర్శి ఎండి తాజ్.**





**భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / ఫిబ్రవరి 9 / అక్షరం న్యూస్ – :**
స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా కొత్తగూడెం శాఖ వారి తరఫున కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొత్తగూడెం యువత విద్య, ఉపాధి సంబంధిత మరియు ప్రజా సమస్యలు, అవసరాలను వివరిస్తూ ఆదివారం ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడమైనది.

మెమోరాండం లోని ముఖ్యంశాలను ఎస్ ఐ ఓ కొత్తగూడెం యూనిట్ అధ్యక్షులు సమీర్ రసూల్ వివరిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒక ముఖ్యమైన పారిశ్రామిక ప్రాంతం. సింగరేణి కాలరీస్, కే టి పి ఎస్, నవభారత్, హెవీ వాటర్ ప్లాంట్, బి పి ఎల్ ( ఐ టి ఎ ), స్పాంజ్ ఐరన్ యూనిట్లు, బి టి పి ఎస్ వంటి పరిశ్రమల ద్వారా అనేక ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. కొత్తగూడెంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఈ పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా వార్డ్ కార్పొరేటర్లు చురుకుగా చర్యలు తీసుకోవాలి అనిప్రగతి మైదాన్ సమీపంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను పునరుద్ధరించి, ఆధునిక పరికరాలు మరియు కొత్త సాంకేతికతలతో పూర్తిస్థాయిలో పనిచేసేలా చేయాలి. కమ్యూనిటీ సెంటర్ల ద్వారా వృత్తి, కంప్యూటర్, ఐటీ మరియు ఆధునిక సాంకేతిక శిక్షణలను అందించి, ఉద్యోగ నియామకాలు మరియు స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా యువతలో నిరుద్యోగం మరియు వలసలను తగ్గించాలి అనికొత్తగూడెంలో గత ఏడాది 70కిపైగా మాదకద్రవ్య కేసులు నమోదయ్యాయి; 221 మందిని అరెస్ట్ చేసి సుమారు ?28.54 కోట్ల విలువైన 5,770 కిలోగ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇది గంజాయి మరియు డ్రగ్స్ సమస్య తీవ్రంగా పెరుగుతోందని సూచిస్తోంది. కావున మాదకద్రవ్యాల అక్రమ వినియోగం మరియు రవాణాపై కఠిన పర్యవేక్షణ చేపట్టి, బాధితులకు కౌన్సెలింగ్ మరియు పునరావాస కేంద్రాల సౌకర్యం కల్పించి, యువత కోసం మానసిక ఆరోగ్యం మరియు శ్రేయస్సు కార్యక్రమాలు నిర్వహించాలి అని

**విద్యను బలోపేతం చేయడం విద్యార్థి మద్దతు వ్యవస్థ స్థాపన**
ఉచిత మరియు తప్పనిసరి విద్య హక్కు (ఆర్ టి ఈ 2009) చట్టం అమలు: ప్రతి మున్సిపల్ కార్పొరేటర్ తమ పరిధిలో సమగ్ర సర్వే నిర్వహించి పిల్లలు మరియు యువజనుల విద్యా స్థితిని అంచనా వేయాలి---ఎంత మంది ప్రస్తుతం పాఠశాలలో ఉన్నారు, ఎంత మంది చదువుకుని నిరుద్యోగంగా ఉన్నారు, ఎంత మంది చదువుకోలేదు, ఎంత మంది ఉపాధి పొందుతున్నారు అనే విషయాలను గుర్తించాలి అని6--14 సంవత్సరాల పిల్లలకు ఉచిత, తప్పనిసరి మరియు నాణ్యమైన విద్యను పూర్తిగా అమలు చేయడానికి వెనుకబడిన ప్రాంతాల్లో విద్యపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, చేరికలు మరియు విద్య కొనసాగింపును ప్రోత్సహించాలి అని
విద్యా అసమానతను తగ్గించేందుకు అభివృద్ధి చెందని మరియు వెనుకబడిన ప్రాంతాల్లో మోడల్ పాఠశాలలను స్థాపించాలిఅని. కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్‌లో ప్రస్తుతం ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలు లేనందున ఒక కొత్త పాఠశాలను ఏర్పాటు చేయాలి అని
ప్రభుత్వ పాఠశాలల్లో తగిన బోధన మరియు బోధనేతర సిబ్బందిని నియమించి, ఆర్ టి ఈ ప్రకారం విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి (ఉదా: 1:30) పాటించేలా నిరంతర పర్యవేక్షణ చేయాలి.
ప్రైవేట్ పాఠశాలల్లో క్యాపిటేషన్ ఫీజులను నిషేధించే ఆర్ టిఈ--2009 చట్టం నిబంధనలకు అనుగుణంగా పాఠశాల ఫీజులు, యూనిఫార్ములు మరియు ఇతర ఖర్చులను నియంత్రించి అందరికీ నాణ్యమైన విద్యను అందుబాటులో ఉంచాలి అని అభ్యాసం మరియు సమాజ విద్యకు మద్దతుగా ప్రతి వార్డులో లైబ్రరీలను ఏర్పాటు చేయాలి అని స్కాలర్‌షిప్‌లు, పరీక్షలు, కెరీర్ మార్గదర్శనం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సహాయం అందించేందుకు కమ్యూనిటీ హాళ్లలో విద్యార్థి సహాయ మరియు మార్గదర్శక కేంద్రాలను ఏర్పాటు చేయాలి అని ప్రతి వార్డులో ప్రత్యేక కమ్యూనిటీ సెంటర్‌ను స్థాపించాలి అని స్థానిక కార్పొరేటర్లు ఈ కేంద్రాలను సమాజ కార్యక్రమాలు మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం క్రమం తప్పకుండా వినియోగించాలి అని

**యువజన నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి సౌకర్యం**
మన జిల్లాలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయి. వార్డ్ సభ్యులు నిరుద్యోగ యువతను ఈ పరిశ్రమల్లో చేరేందుకు చర్యలు తీసుకోవాలి అని పరిసర ప్రాంతాల్లో అనేక ప్రభుత్వ మరియు ప్రైవేట్ పరిశ్రమలు ఉన్నందున స్థానిక నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి అని
యువత ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహిస్తూ, మున్సిపల్ సంస్థలు ఉపాధి అవకాశాలు మరియు సహాయ కార్యక్రమాలను స్పష్టంగా ప్రకటించాలి అని ప్రగతి మైదాన్ సమీపంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను పునరుద్ధరించి, ఉత్తమ పరికరాలతో పూర్తిస్థాయిలో పనిచేసేలా చేసి ఎలక్ట్రికల్, ప్లంబింగ్, టైలరింగ్, డ్రైవింగ్, హెల్త్‌కేర్ వంటి వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వాలి.కంప్యూటర్ మరియు ఐ టి ఆధారిత ఉద్యోగ నైపుణ్యాల కోసం కమ్యూనిటీ సెంటర్లను అభివృద్ధి చేయాలి అని జాబ్ ప్లేస్‌మెంట్, అప్రెంటిస్‌షిప్ మరియు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక ఉపాధి డ్రైవ్‌లు నిర్వహించి గౌరవప్రదమైన ఉపాధిని ప్రోత్సహించాలి అనిఈ స్కిల్ సెంటర్ల ద్వారా ఇంజినీరింగ్, డిప్లొమా మరియు ఐ టి ఐ విద్యార్థులను ఉద్యోగాలకు అర్హులుగా తయారు చేయాలి అని
యువత ఆధ్వర్యంలోని వ్యాపారాలు మరియు స్టార్ట్-అప్స్‌ను ప్రోత్సహించి, ఆర్థిక సహాయం అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి అని

3) మానసిక ఆరోగ్యం ఒ సమగ్ర యువజన అభివృద్ధి
విద్యార్థులు మరియు యువతలో ఒత్తిడి, డిప్రెషన్, ఆందోళన, మత్తు పదార్థాల వినియోగం, లైంగిక దుర్వినియోగం మరియు సామాజిక ఒంటరితనం వంటి సమస్యలను పరిష్కరించేందుకు మానసిక ఆరోగ్య, పునరావాస మరియు కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి అని పోలీస్ అధికారులు, వైద్యులు, జిల్లా స్థాయి అధికారులు మరియు ఇతర ప్రభావశీల వ్యక్తులు ప్రతి నెల కనీసం ఒకసారి వెల్‌బీయింగ్ సెంటర్లను సందర్శించి సమర్థవంతమైన నిర్వహణను నిర్ధారించాలి అని
మున్సిపల్ పాఠశాలలు మరియు కమ్యూనిటీ సెంటర్లలో మానసిక ఆరోగ్య డెస్క్‌లను ఏర్పాటు చేయాలి అని ప్రమాదానికి గురయ్యే మరియు వెనుకబడిన ప్రాంతాల్లో కౌన్సెలింగ్ సేవలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి అనిక్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, లైబ్రరీలు మరియు యువజన వేదికలను ప్రోత్సహించాలి అనిప్రాంత స్థాయి స్టడీ సెంటర్లు మరియు ఇండోర్ స్టేడియంలను నిర్మించి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచాలి.పాఠశాలల సమీపంలో గుట్కా, సిగరెట్ మరియు ఇతర మత్తు పదార్థాలు విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని
చిన్న వయస్సులోనే పెరుగుతున్న వ్యసనాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని
మత్తు పదార్థాల వ్యసనాన్ని విడిచిపెట్టేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి అని
రాత్రి సమయంలో పోలీస్ పేట్రోలింగ్‌ను పెంచి శాంతి భద్రతలను మెరుగుపరచాలి అని

**సురక్షిత, స్థిరమైన ఒ సమగ్ర పట్టణ మౌలిక సదుపాయాలు**
పాల్వంచ--కొత్తగూడెం రహదారిపై గుంతలు మరియు రోడ్డు దెబ్బతినడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్ల మరమ్మతులను క్రమం తప్పకుండా నిర్వహించాలి.
అండర్‌గ్రౌండ్ బ్రిడ్జ్ సమీపంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి.రామవరం మరియు ముర్రేడువాగు వంతెనలను తక్షణమే మరమ్మతు చేయాలి అని
కొత్తగూడెంలో అనేక ప్రాంతాల్లో సరిపడా వీధి దీపాలు లేవు; పనిచేయని దీపాలను వెంటనే సరిచేయాలి అనిపట్టణ ప్రాంతాల్లో రోజువారీ శుభ్రత, శాస్త్రీయ వ్యర్థ నిర్వహణ, తగిన డస్ట్‌బిన్‌లు మరియు బయోగ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలి.అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలను పూర్తి చేసి నీటి నిల్వను నివారించాలి అనిసివిక్ పనుల అనంతరం రహదారులను నాణ్యమైన విధానంలో పునరుద్ధరించాలి.సురక్షితమైన తాగునీటి సరఫరా, లీకేజీల మరమ్మతులు మరియు ప్రజా మరుగుదొడ్ల నిర్వహణను నిర్ధారించాలి అనివీధి దీపాలు, పార్కులు, ఆటస్థలాలు మరియు ప్రజా భద్రత చర్యలను మెరుగుపరచాలి అనిఅందుబాటు గృహాలు, పునరావాసం మరియు సమాజ సంక్షేమ ప్రాజెక్టులను ప్రోత్సహించి, మున్సిపల్ నిధులను కులం, మతం లేదా రాజకీయ ఆధారంగా కాకుండా సమానంగా పంపిణీ చేయాలి అని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి అనిమున్సిపాలిటీ నిధులను పేద మరియు వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యతతో కేటాయించాలి అని వారు ఈ సందర్భంగా కోరడమైనది. మెమోరాండంను క్షుణ్ణంగా పరిశీలించిన ఎంపీ దీనిపై సానుకూలంగా స్పందించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి ప్రజల నిత్య అవసరాలకు సంబంధించి మరియు హక్కులకు సంబంధించి న్యాయపరమైన డిమాండ్లను స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా కొత్తగూడెం శాఖ వారి తరఫున ఇవ్వడమైనదని డిమాండ్లను ప్రభుత్వంతో, మంత్రి పొంగులేటి తో మాట్లాడి పూర్తి చేస్తాను అని వివరించడం జరిగింది. ఈ సందర్భంగా స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ తాజ్ మాట్లాడుతూ గత 45 సంవత్సరాల నుండి ఎస్ ఐ ఓ విద్యార్థులు, యువత , ప్రజల హక్కులు మరియు మధ్యతరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ ప్రజల పక్షాన అనేక సేవా మరియు అవగాహన కార్యక్రమాలు చేపట్టుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ ఓ రాష్ట్ర కార్యదర్శి ఏం డి తాజ్, ఎస్ ఐ ఓ కొత్తగూడెం అధ్యక్షులు ఎం డి సమీర్ రసూల్, ఎస్ ఐ ఓ యూనిట్ కార్యదర్శి రియాన్ , ఎస్ ఐ ఓ మెంబర్ ఇబ్రహీం, ఎస్ ఐ ఓ మెంబర్ వహీద్ అలీ బేగ్, ఘాజీ సలావుద్దీన్, యాకూబ్ పాషా, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చీకటి కార్తీక్, పిసిసి జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు, పిసిసి జనరల్ సెక్రెటరీ ధర్మారావు, సుజాతనగర్ మండల అధ్యక్షులు శేఖర్, సొసైటీ మాజీ చైర్మన్ మండే వీర హనుమంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేంద్ర త్రివేధి, సిపిఎం పార్టీ లీడర్ లు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 4 వ వార్డులో ఎమ్మెల్యే ప్రచారం

**-ప్రచారం చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చొప్పదండి /కరీంనగర్, ఫిబ్రవరి 06 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి పట్టణం లోని 4 వ వార్డులో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రచారం చేసారు. పట్టణం లోని 4 వ వార్డులోఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ 4 వ వార్డు అభ్యర్థి కనమల్ల రాజశేఖర్ ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 4 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజసశేఖర్,ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



## ఒకటో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం

**పూరెల్ల శైలజ సుధాకర్ ప్రచారానికి విశేష స్పందన**



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 9 అక్షరం న్యూస్;
పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూరెల్ల శైలజ సుధాకర్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలుసుకుని మద్దతు కోరారు.
ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని ఆమె తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తామని చెప్పారు.
పూరెల్ల శైలజ సుధాకర్ ప్రచారానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి తమ మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.ఈ ప్రచారంతో ఒకటో వార్డులో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసిందని స్థానిక నేతలు తెలిపారు.

## సిపిఐ వెంటే కొత్తగూడెం కార్పోరేషన్ ప్రజానికం

**- కూనంనేని చేసిన అభివృద్ధిని గెలుపుబాటగా మార్చుకుందాం**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర పాషా.**





**భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం/ ఫిబ్రవరి 9 / అక్షరం న్యూస్**
– : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వెంటే కొత్తగూడెం కార్పొ రేషన్ పరిధిలోని ప్రజానికం ఉన్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం, పాల్వంచలోని పలు డివిజన్లలో చేపట్టిన రోడ్ షోకు అపూర్వ స్పందన లభిస్తోందని, సంఖ్యా సమస్య కారణంగా కార్పోరేషన్ వ్యాప్తంగా సిపిఐ అభ్యర్థులు పోటీలో ఉన్నారని, సిపిఐ అభ్యర్థులను గెలిపించుకుందామని చెప్పారు. ప్రజల కోసం పనిచేసే వారిని కార్పోరేషన్కు పంపడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని, అవినీతి రహిత పాలన సాగాలంటే కమ్యూనిస్టులతో మాత్రమే సాధ్యమన్నారు. కూనంనేని ఎంఎల్ఏగా గెలిచిన నాటి నుండి చేసిన అభివృద్ధిని గెలుపు మంత్రంగా మార్చుకుందామని చెప్పారు. మోసపూర్తి వాగ్దానాలతో ఓటర్లను ప్రలోబాలకు గురిచేసేందుకు కొందరు వస్తుంటారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలతో మమేకమయ్యే కమ్యూనిస్టుల ఎన్నికల గుర్తు కంకికొడవలికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో నెరేళ్ల రమేష్, బత్తుల నాగరాజు, యూసుఫ్, గెద్దాడు నగేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు,పి సత్యనారాయణ చారి, తుమ్మ నర్సయ్య, గడ్డం ప్రభాకర్, మూడెత్తుల శ్రీను, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -09(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు
విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు
పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు.
అనంతరం పిల్లలు వారి అనుభవాన్ని సభ వేదికగా చెప్పారు.
హెచ్.ఎం.లు గా బత్తుల సంజన, నాయిని యశ్వంత్ రెడ్డి, డీఈవోగా నిమ్మల వైష్ణవి లు వివిధ రకాల సబ్జెక్ట్ టీచర్లుగా విద్యార్థిని విద్యార్థులు పాత్రలు పోషించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సమాజం లో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గం లో ముందుకు తీసుకు వెళ్ళటం లో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనియాయిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# ఇది అహంకారానికి ఆత్మీయతకి పోటీ.

- ఎర్ర జెండా లేదన్న వాళ్ళు ఎందుకు హైరానా పడుతున్నారు.
- ప్రజా ఆశీర్వాదమే మా బలం.
- ఎర్ర జెండానే పేదలకు అండ.
- మేయర్ పీఠం మనదే.
- కూనంనేని సాంబశివరావు.









**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 9 / అక్షరం న్యూస్ - :**

ఇది అహంకారానికి ఆత్మీయతకి మధ్య జరుగుతున్న పోటీ అని, ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని ఆత్మ గౌరవాన్ని నిలుపుకుందామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగాసోమవారం రామవరంలోని ఆరు డివిజన్లు, బర్మా క్యాంపు, ప్యూన్స్ బస్తి ఏ- పవర్ హౌస్ బస్తీ, గంగా బిషన్ బస్తీలో రోడ్ షోలు, కార్నర్ మీటింగులు నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఎర్రజెండాది ఏముందిలే అంటూ అవాకులు చవాకులు పేలుతున్న వాళ్లు సిపిఐకి అందుతున్న ఆదరణను చూసి ఎందుకు హైరానా పడుతున్నారని అన్నారు. పాల్వంచ మొదలుకొని కొత్తగూడెం. సుజాతనగర్ వరకు ఉన్న కార్పొరేషన్ 60 డివిజన్లు ఎరుపు పసుపు రంగుల జెండాలతో రెపరెపలాడుతున్నాయని చెప్పారు. కార్పొరేషన్ కాకుండా చాలామంది అడ్డుకునేందుకు కుట్రలు పన్నారని, కానీ వారి ప్రయత్నాలను పటాపంచలు చేస్తూ ప్రభుత్వంతో కొట్లాడి కార్పొరేషన్ను ఏర్పాటు చేసుకున్నామని, తద్వారా ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందనుందన్నారు. రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో మార్పులు చోటు చేసుకుంటాయని, పారిశ్రామిక, విద్య, వైద్యరంగాలు మరింత అభివృద్ధి సాధిస్తాయని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి పెద్ద ఎత్తున నిధులను సమీకరించి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కొనసాగిస్తున్నామని, మారుమూల ప్రాంతాల్లో సైతం మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని, ఎర్త్ యూనివర్సిటీ తీసుకొచ్చామని, ఈ యూనివర్సిటీలో చదువుకునేందుకు దేశ విదేశాల నుండి విద్యార్థులు శాస్త్రవేత్తలు తరలి రాబోతున్నారని తెలిపారు. సింగరేణి సౌజన్యంతో బస్టాండ్ ఏరియాలో రోడ్ల వెడల్పుతో పాటు నూతన బస్టాండ్ నిర్మాణానికి నిధులు తీసుకొస్తున్నామని, సింగరేణి కార్మిక సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసి కార్మికుల శ్రేయస్సుకు ఎర్ర జెండా పాటు పడుతుందని తెలిపారు. పేదలు బడుగు బలహీన వర్గాల కోసం కార్మికులు కర్షకులు చేతివృత్తిదారుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి స్వార్థం లేకుండా కేవలం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. పేదలకు అండగా ఉండేది ఎర్రజెండానే అని ఈ వందేళ్ళ కాలంలో అది నిరూపితమైందని తెలిపారు. ప్రజా ఆశీర్వాదమే మనకు బలమని. కంకి కొడవలి గుర్తుకు ఓటేసి సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా సుపరిపాలనను స్వాగతించినట్లు అవుతుందని అన్నారు. కార్పొరేషన్ వ్యాప్తంగా చక్కటి ఫలితాలు రానున్నాయని, మేయర్ పీఠం మనదే అని చెప్పారు.

## ఫిబ్రవరి 11న వేతనంతో కూడిన సెలవు మంజూరు

- జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష
-దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -09 అక్షరం న్యూస్;**

ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వాణిజ్య, దుకాణం, వ్యాపార సంస్థలలో పని చేసే కార్మికులకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేసే ఉద్యోగులు సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని దుకాణ, వాణిజ్యసంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు ఫిబ్రవరి 11 బుధవారం రోజున మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనం తో కూడిన సెలవు మంజూరు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ జరిగే సమయంలో షిఫ్ట్ లో ఉన్న ఉద్యోగులకు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు సిబ్బందికి కూడా తప్పనిసరిగా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1988 చట్ట ప్రకారము యజమానులు తప్పనిసరిగా మూసివేసి కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకొబడతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సినిమా, నిర్మాణ రంగాలలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
-ఆసక్తిగల అభ్యర్థులు ఫిబ్రవరి 20 లోపు దరఖాస్తు సమర్పించాలి
-3 నెలల పాటు ఉచిత నైపుణ్య శిక్షణ

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -09 అక్షరం న్యూస్;**

సినిమా , నిర్మాణ రంగాలలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 3 నెలల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, డిజిటల్ డిజైన్ ఓ సోషల్ మీడియా మేనేజ్మెంట్ , కన్స్ట్రక్షన్ సేఫ్టీ, మెకానికల్, కన్స్ట్రక్షన్ ఎలక్ట్రిషన్ ఎన్విరాన్మెంటల్, సర్వేయర్, సూపర్వైజర్, మెకానికల్ ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫినిషింగ్ స్కూల్ ప్రోగ్రాం వివిధ కోర్సులలో నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. సినిమా కోర్సు కు 10వ తరగతి, నిర్మాణరంగ కోర్సులకు డిప్లమా, ఐటిఐ, బీటెక్ ఉత్తీర్ణత ఉండాలని, హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కోర్సు పట్ల ఆసక్తి గలవారు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ 225 లో గల జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో సంబంధిత ధృవ పత్రాలతో తమ పేర్లు ఫిబ్రవరి 20 లోపు నమోదు చేసుకోవాలని , ఇతర వివరాలకు 9963313318, 9000294176 నెంబర్ల నందు సంప్రదించాలని ఆ కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# ప్రజల అభ్యర్థి జెట్టి రాజును భారీ మెజార్టీతో గెలిపించండి

### పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 09 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మున్సిపాలిటీ 2వ సాధారణ ఎన్నికల ప్రచారం నేటితో ముగియనున్న నేపథ్యంలో పోటీ అభ్యర్థులు చివరి దశ ప్రచారంలో తీవ్రంగా నిమగ్నమయ్యారు. ప్రతి వార్డులోనూ అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తూ హోరాహోరీగా ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో పెద్దపల్లి మున్సిపల్ 17వ వార్డులో బీజేపీ అభ్యర్థి జెట్టి రాజు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టి, స్థానిక ప్రజలను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, 17వ వార్డు అభివృద్ధికి జెట్టి రాజు సరైన నాయకుడని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే సామర్థ్యం ఉన్న అభ్యర్థి అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందించాలంటే బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు.ఇదిలా ఉండగా, పెద్దపల్లి పట్టణంలోని 17వ వార్డు ప్రజల నుంచి జెట్టి రాజుకు విశేషమైన మద్దతు లభిస్తున్నట్లు స్థానికులు వెల్లడిస్తున్నారు. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ప్రచారానికి ప్రజల నుంచి లభిస్తున్న స్పందనను బట్టి జెట్టి రాజు విజయం ఖాయమని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి జెట్టి రాజు మాట్లాడుతూ, వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సమస్య, డ్రైనేజీ, రోడ్ల విస్తరణ, పారిశుధ్య సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పనిచేస్తూ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.



ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. చివరి దశ ప్రచారంలో జెట్టి రాజు దూకుడు పెంచడంతో 17వ వార్డులో రాజకీయ వాతావరణం ఉత్కంఠగా మారింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ కౌన్సిలర్ రాజం మహంత కృష్ణ, పల్లె సదానందం, జంగా చక్రధర్ రెడ్డి, రాజం శ్రీనివాస్, రాజం కొమురయ్య, నక్క శ్రీను, భూతగడ్డ రాజు, జాపతి రాజేష్, పెంజర్ల రాకేష్, కాల్వ రాజయ్య పాల్గొన్నారు

# మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా విద్యార్థులకు మూడు రోజుల డిబిఎంఎస్--ఎస్క్యూఎల్ వర్క్‌షాప్ ప్రారంభం

**టాస్క్ ఆధ్వర్యంలో సాంకేతిక నైపుణ్యాలపై శిక్షణ**
**రిసోర్స్ పర్సన్‌గా రత్న ప్రియా**
**అత్యాధునిక ప్రయోగశాలలపై ప్రశంసలు**

**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 9 అక్షరం న్యూస్;**

మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా విద్యార్థుల కోసం డిబిఎంఎస్ ప్రోగ్రామింగ్ విత్ ఎస్క్యూఎల్ అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించే వర్క్‌షాప్‌ను టాస్క్ (ౚఖౚఖ) వారి ఆధ్వర్యంలో ప్రారంభించారు.

మౌలిక వసతులపై సంతృప్తి వ్యక్తం

ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న రత్న ప్రియా మాట్లాడుతూ, కళాశాలలో డిబిఎంఎస్, ఎస్క్యూఎల్‌కు సంబంధించిన అత్యాధునిక ప్రయోగశాలలు అందుబాటులో ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా సదుపాయాలు

కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించేందుకు మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

టాస్క్‌కు ప్రత్యేక ధన్యవాదాలు


కళాశాల డైరెక్టర్ ఏ. నవత మాట్లాడుతూ, ఈ వర్క్‌షాప్ నిర్వహణకు సహకరించిన టాస్క్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగ అవకాశాల్లో ముందంజ

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధే లక్ష్యంగా ఇటువంటి వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నామని, ఫలితంగా ఉద్యోగ నియామకాల్లో కళాశాల ముందంజలో ఉందన్నారు.

అధ్యాపకులు, విద్యార్థుల భారీ పాల్గొనడం

ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ పి. పవన్ కుమార్, డిప్లమా అకాడమిక్ ఇన్‌చార్జ్ ఎండి. ఇజాజ్ ఖాన్, డిప్లమా కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి శశికాంత్, అధ్యాపకులు నవ్య, షాకీర్, శిరీషతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




# లక్ష్మీ--జంపయ్య దంపతులకు శాంతినగర్ ఓటర్ల అపూర్వ ఆదరణ

**రెండో వార్డులో చెయ్యి గుర్తుకే పట్టం కట్టేందుకు సిద్ధమైన ప్రజలు**
**లక్ష్మీ జంపయ్య ప్రచారానికి వెల్లువలా స్పందన**

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 9 అక్షరం న్యూస్;**

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని శాంతినగర్‌లో గల రెండో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా బరిలో నిలిచిన లక్ష్మీ--జంపయ్య దంపతులు విజయకేతనం ఎగురవేస్తూ గెలుపు దిశగా వేగంగా దూసుకెళ్తున్నారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, మద్దతు చూస్తే ఈ వార్డులో కాంగ్రెస్ విజయం ఖాయమన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. స్థానికంగానే నివసిస్తూ, ప్రతి కుటుంబంతో కలివిడిగా మెలిగే లక్ష్మీ జంపయ్య దంపతులపై ప్రజలకు ఉన్న విశ్వాసం ప్రచారంలో స్పష్టంగా కనిపిస్తోంది. వార్డు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండటంతో రెండో వార్డు ప్రజలు గట్టిగా బలపరుస్తున్నారు.

"నన్ను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తా... ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కీలక పాత్ర పోషిస్తా" అంటూ లక్ష్మీ జంపయ్య దంపతులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వస్తున్నారు.

స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అండదండలతో, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో రెండో వార్డు అభివృద్ధి కోసం ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇస్తూ ఓటర్లను తమ వైపు తిప్పుకుంటున్నారు.

లక్ష్మీ జంపయ్య దంపతుల ప్రచారానికి శాంతినగర్ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో రెండో వార్డులో కాంగ్రెస్ పార్టీ శక్తి మరింత బలపడింది. ఈ ఎన్నికల్లో చెయ్యి గుర్తుకే పట్టం కట్టేందుకు ఓటర్లు సిద్ధమవుతున్నారనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



# నేర్చుకున్న శిక్షణ వినియోగించి ఆర్థికంగా బలపడాలి

- నూతన సేవా అధ్యక్షురాలు ఎస్ తిరుమల మధుసూదన్
- ఘనంగా స్వాగతం పలికిన సేవా సభ్యులు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 09 అక్షరం న్యూస్:**

సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో నేర్చుకున్న శిక్షణలను వినియోగించి మహిళలు ఆర్థికంగా బలపడాలని నూతన సేవా అధ్యక్షురాలు ఎస్ తిరుమల మధుసూదన్ అన్నారు.సోమవారం సెంటినరీకాలనీ సేవా భవన్ నందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సేవా అధ్యక్షురాలిగా నూతనంగా విచ్చేసిన ఎస్.తిరుమల మధుసూదన్, ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ సతీమణి కే.వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, సేవా సభ్యులు పుష్పగుచ్చాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి స్వాగతించారు.సేవా సభ్యులందరూ తమను పరిచయం చేసుకుని తాము నేర్చుకున్న వృత్తి విద్యల గురించి, పొందుతున్న స్వయం ఉపాధి గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సేవా అధ్యక్షురాలు తిరుమల మధుసూదన్ మాట్లాడుతూ ఇంత మంచి అవకాశం వేరే కంపెనీలలో ఉండదని, చక్కగా మహిళలు నిరుద్యోగ యువత జీవనోపాధి పొంది కుటుంబానికి ఆర్థిక చేయూత అందించే వృత్తి శిక్షణలు సింగరేణి సేవాసమితి తోనే సాధ్యం. మీరు చాలా రకాల వృత్తులు నేర్చుకున్నారని తెలిసి ఆనందంగా ఉందని అన్నారు.అయితే నేర్చుకున్నశిక్షణ వినియోగించి ఆర్థికంగా కుటుంబానికి



సహకరించినపుడే ఫలితం ఉంటుంది. మీరందరూ సొంత యూనిట్లు నెలకొల్పుకుని సంపాదిస్తూ నలుగురికి ఉపాధి కల్పించవలసిందిగా కోరుకుంటున్ననని అన్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపియం సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి అరుణ, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణం మరింత అభివృద్ధి

- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం..
- పెద్దపల్లి మున్సిపల్టై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- త్వరలో పెద్దపల్లిలో ఐటీ పార్కు, ఆటోనగర్ ఏర్పాటు
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు




**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 9 అక్షరం న్యూస్;**

అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూ.. పట్టణాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే పట్టణాలు మరింత అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన యుద్ధ భేరి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతోపాటు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. గూడులేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆశ్రయం కల్పించినట్లు పేర్కొన్నారు. నిరుపేదలకు త్వరలోనే ఇంటి స్థలాలను కేటాయించి గేటెడ్ కమ్యూనిటీ కాలనీ ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో త్వరలోనే ఐటీ పార్కు ఏర్పాటు చేయబోతున్నట్లు, ఆటో కార్మికుల కోసం ఆటో నగర్ నిర్మాణానికి స్థల సేకరణ కూడా చె స్తున్నామని ప్రకటించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ మంజూరులో పెద్దపల్లి అగ్ర స్థానంలో నిలిచిందని, అందుకు స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు కృషి ఫలితమేనన్నారు. రూ. కోటితో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్టడీ కోచింగ్ సెంటర్ భవన నిర్మాణం. అత్యాధునిక ఎ కర్యాలతో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. అర్హులైన రైతులందరికి రూ. 2లక్షల రుణ మాఫీ అందించామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించిన ఘనత కాంగ్రెస్ సర్కారుదేనన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తించి పెద్దపల్లి పట్టణ ప్రజలు






అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే వి జయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాభివృద్ధికి రూ.92 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మరో రూ.22 కోట్లు మంజూరు చె యించామని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమాన్ని జోడెద్దుల్లా పరిగెత్తిస్తున్నట్లు వివరించారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో 36 మంది కాంగ్రెస్ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించే బాధ్యత ప్రజలదేనని, పట్టణాభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెద్దపల్లి నియోజకవర్గానికి నిధుల ప్రవాహాన్ని తెప్పిస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ భానుప్రసాద్రావు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన వెంటనే పారదర్శకంగా జవాబుదారితనంతో ప్రజలకు సేవ చేసి గుర్తింపు పొందాలని సూచించారు. -పట్టణాభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి ఎన్నికల ఇన్చార్జి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి విజేతలను అభినందించిన మండల విద్యాధికారి

**కాల్వ శ్రీరాంపూర్ / ఫిబ్రవరి 9/ అక్షరం న్యూస్:**

విశ్వం ఎడ్యుటెక్ హైదరాబాదులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ మరియు వేదిక్ మాథ్స్ పోటీలలో మండల కేంద్రంలోని వేదవ్యాస హై స్కూల్ విద్యార్థి పల్కల అశ్వంత్ రెడ్డి తృతీయ బహుమతి తో పాటు రైసింగ్ స్టార్ంఇన్ అబాకస్ టైటిల్ ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేదవ్యాస హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ చిన్నారికి మెమెంటో మరియు సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.అలాగే బిఎస్ చెస్ అకాడమీ వరంగల్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ మరియు అండర్ 15,అండర్ 9 ఇయర్స్ పోటీలలో అండర్ 15 ఇయర్స్ విభాగంలో వేదవ్యాస విద్యార్థులు చల్ల కళ్యాణ్ కుమార్ ద్వితీయ బహుమతి,అండర్ 9 ఇయర్స్ విభాగంలో జనగామ రోహన్ తృతీయ బహుమతి,అండర్ 15 ఇయర్స్ విభాగంలో నిదానపురం అభిరామ్ తృతీయ బహుమతి సాధించగా,జాలిగం వివేక్,అల్లంల అభినందన్, అల్లం అద్రిత్, కత్తుల సాయి కృష్ణ లు కన్సోలేషన్ బహుమతులు పొందారు వీరికి సర్టిఫికెట్ మరియు ట్రోఫీలు, మెడల్స్ ఎంఈఓ గారు అందజేశారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ సిరిమల్ల మహేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రవేశం పొంది ప్రావీణ్యాన్ని సాధిస్తే రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా నిలుస్తారని, క్రీడలు విద్యార్థులకు మంచి ఆరోగ్యాన్ని మరియు క్రమశిక్షణను నేర్పుతాయన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు అన్ని రంగాలలో ప్రావీణ్యం కల్పిస్తూ మండల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు విద్యార్థులను విజేతలుగా నిలిచేందుకు శిక్షణ ఇస్తున్న వేదవ్యాస హై స్కూల్ యాజమాన్యాన్ని మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం వేదవ్యాస హై స్కూల్ యాజమాన్యం మండల విద్యాధికారిని మెమొంటోతో




సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్, డైరెక్టర్ గుర్రం దివాకర్, ప్రిన్సిపల్ కోటసదయ్య,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చింతల దేవామణి, మెట్టు శ్రీకాంత్,పులిపాక శ్వేత,దంక స్వాతి,మెట్టు శ్రీలేఖ, కల్వల అర్చన, తాటికంటి కావ్య, పొట్టాల కావ్య, బండి రమ్యశ్రీ, కౌటం అరుణ,పోతుల మానస,దొప్ప స్రవంతి,తాత స్వరూప, బొంకూరి రజిత,కదం అశోక్,బైరి క్రాంతి కుమార్, యాలాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఫెస్టివల్లో ఓదెల ఫోటోగ్రాఫర్ ఉప్పు ముత్యం ప్రతిభకు మెరిట్ అవార్డు

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 09(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన ప్రతిభావంతుడైన వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ ఉప్పు ముత్యం ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఫెస్టివల్లో ప్రతిష్టాత్మక మెరిట్ అవార్డును కైవసం చేసుకున్నారు. ఇండియన్ ఫోటోగ్రఫీ అండ్ సిగ్మా అకాడమీ పరిహార్ ఇండియా లెవెల్ ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ ఎల్బీనగర్లోని కేబీఎన్ ఫంక్షన్ హాల్లో ఈ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 91 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొనగా, మొత్తం 728 ఫోటోలను జ్యూరీకి పంపించారు. కఠినమైన ఎంపిక ప్రక్రియ అనంతరం ఉప్పు ముత్యం తీసిన వెడ్డింగ్ ఫోటోలు ప్రత్యేకంగా నిలిచి మెరిట్ అవార్డుకు ఎంపికయ్యాయి. ప్రకృతిలో కనిపించే ప్రతి చిన్న క్షణాన్ని, భావోద్వేగాలను అద్భుతంగా చిత్రీకరించే శక్తి ఫోటోగ్రాఫర్కే సాధ్యమని తన చిత్రాల ద్వారా ముత్యం మరోసారి నిరూపించారు.

అబ్బురపరిచే దృశ్యాలను తీపి గుర్తులుగా కళ్లముందు కదిలించేలా మలచగలిగితే అదే నిజమైన ఫోటోగ్రఫీ. ఫోటో అనేది జీవితాంతం భద్రపరచుకునే అమూల్యమైన బంధమని చెబుతూ, వెడ్డింగ్ రంగంలో ఉత్తమ ఫోటోగ్రాఫర్గా ఉప్పు ముత్యం తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# తాగు నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -09(అక్షరం న్యూస్ )**

వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్య రాకుండా అప్రమత్తంగా ఉంటున్నామని ఆయా పథకాలను సమస్యలను ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ముందుగానే గుర్తించి పరిష్కరిస్తామనిగ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్డబ్ల్యూఎస్) దివ్య తెలిపారు. యాక్షన్ ప్లాన్ లో భాగంగా ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామం లో మండల పంచాయతీ అధికారి వహీద్ తో కలసి సందర్శించారు.చేతి బోర్లు తనిఖీ చేశారు.గ్రామంలో ఉన్నటువంటి నీటి ఎద్దడి పై స్థానిక సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు వారి దృష్టికి తీసుకెళ్లారు.వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్య రాకుండా అప్రమత్తంగా ఉంటున్నామని ఆయా పథకాలను సమస్యలను ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ముందుగానే గుర్తించి పరిష్కరిస్తామని అధికారిని తెలిపారు లీకులు మోటార్లకు మర్మతులు చేస్తామన్నారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు ఉపసర్పంచ్ అస రంజిత్ కుమార్,పంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ పాల్గొన్నారు

# సీఎం కప్ విజేతలను అభినందించిన ప్రిన్సిపల్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 09 అక్షరం న్యూస్:**

మంథని నియోజకవర్గ స్థాయి సిఎం కప్ విజేతలైన జెఎన్టియు మంథని విద్యార్థులను ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ సోమవారం ఒక ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. మంథనిలో జరిగిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా, వాలీబాల్, ఖో ఖోలో ద్వితీయ బహుమతులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ పేరుపేరున అభినందిస్తూ రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి సునీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సింగరేణి జెఎసి నాయకులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 09 అక్షరం న్యూస్:**

ఈనెల ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త ఒక్కరోజు సమ్మెను కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని జెఎసి నాయకులు పిలుపునిచ్చారు.

సోమవారం ఆర్జీ 3 డివిజన్లోని ఓసిపి2లో ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్లో జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడారు . కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసన గా 4 లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని ఈనెల 12 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త ఒక రోజు టోకెన్ సమ్మె ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో, ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ.వైవి రావు, ఆర్జి 3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు. నాగెల్లి సాంబయ్య, సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ, డి.కొమరయ్య, ఎం ఆర్ సి రెడ్డి,ఉయ్యాల కుమారస్వామి,దేవ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సత్రం సమ్మయ్య, బిక్ష నాయక్, గిరవేణి కొమరన్న, సందెల కుమార్, ఓడేటి చంద్రశేఖర్, బుచ్చన్న, పాశం శ్రీనివాస్ రెడ్డి, రవిశంకర్, ఎం. సురేష్,పోషం,మరియు అన్ని విభాగాల యూనియన్ నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓదెలలో రైల్వే హాల్టింగ్లపై ఎంపీకి వినతి పత్రం అందజేసిన అల్లం సతీష్

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 09 (అక్షరం న్యూస్)**

ఓదెల గ్రామానికి చెందిన యువ నేత అల్లం సతీష్ సోమవారం న్యూఢిల్లీలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓదెల రైల్వే స్టేషన్లో కరీంనగర్--తిరుపతి, అండమాన్ రైళ్లకు హాల్టింగ్ కల్పించడంతో పాటు, పొత్కపల్లి--కొలనూరు రైల్వే స్టేషన్లో అజ్ని రైలు హాల్టింగ్ ఏర్పాటు చేయాలని, అలాగే సికింద్రాబాద్ వరకు రైలు పొడగింపు చేపట్టాలని కోరారు. ఈ రైలు సౌకర్యాల వల్ల ఓదెల మండల ప్రజలకు ప్రయాణ సౌలభ్యం పెరిగి, వ్యాపార-విద్య-ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రజల అవసరాలను పూర్తిగా అర్థం చేసుకున్నానని పేర్కొంటూ, ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే రైల్వే శాఖ మంత్రిని కలిసి ఓదెల మండలానికి సంబంధించిన పలు రైళ్ల హాల్టింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించి సానుకూల నిర్ణయం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# 11వ తేదీ తర్వాత మీ సంగతి తేలుస్తా..

**చందాలు.. దందాలు చేస్తే.. కింద పడుద్ది జాగ్రత్త..
కారుకూతలు కూస్తే బొక్కలోకి పంపడం ఖాయం..
ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సభలో మంత్రి పొంగులేటి 'స్ట్రాంగ్ వార్నింగ్'..**



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ఫిబ్రవరి/9 (అక్షరం న్యూస్)**

?ఏదులాపురం : "రాజకీయాల ముసుగులో అరాచకాలు చేస్తామన్నా... ఫోన్లలో బెదిరింపులకు దిగినా సహించేది లేదు. 11వ తేదీ ఎన్నికలు ముగియనివ్వండి.. హద్దులు దాటిన ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా. చందాలు, దందాలు చేస్తే కింద పడుద్ది జాగ్రత్త! తింగరి వేషాలు వేస్తే ఊరుకోం.. చట్టప్రకారం మీ అందరినీ బొక్కలో వేయించడం ఖాయం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

దందాలకు కాలం చెల్లింది..

?ప్రచార పర్వంలో ప్రత్యర్థుల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు. "ఎవరైనా కారుకూతలు కూస్తే చట్టరీత్యా ఉక్కుపాదం మోపుతాం. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. మీ దందాలకు, దౌర్జన్యాలకు ప్రజలు ఈ ఎన్నికలతో ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి.. అశాంతి సృష్టించాలని చూస్తే ఉక్కుపాదం మోపుతాం" అని స్పష్టం చేశారు.

అధికారం లేని మీరు అభివృద్ధి ఎలా చేస్తారు?
రంగురంగుల కండువాలు వేసుకుని వస్తున్న నాయకులను మంత్రి సూటిగా నిలదీశారు. "అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ సాయం ఉండాలి. అధికారంలో ఉన్న మేమే పనులు చేయగలం. ఏ అధికారం ఉందని మీరు మేలు చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారు? పదేళ్లు అధికారంలో ఉన్న ఆ 'దొర'లకు పేదలకు ఇల్లు ఇవ్వాలనే జ్ఞానం లేదు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం





వచ్చిన రెండేళ్లలోనే కొత్త రేషన్ కార్డులు, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించామని గుర్తుచేశారు.

ఏప్రిల్‌లో 'ఇందిరమ్మ' ఇళ్లు..

వచ్చే ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని మంత్రి ప్రకటించారు. "ప్రభుత్వ భూముల్లో ఇళ్లు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే. ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా" అని హామీ ఇచ్చారు. మున్నేరు వరద బాధితులకు అండగా ఉన్నామని, వచ్చే వర్షాకాలం నాటికి రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.

సభ అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు నుంచి నాయుడు పేట సర్కిల్ వరకు వేలాది మందితో జరిగిన భారీ ర్యాలీలో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## పర్యాటక కేంద్రంగా సుంకరికోట..పరిశీలించిన మంత్రి దుద్దిళ్ళ



**కాల్వ శ్రీరాంపూర్/ ఫిబ్రవరి 9/ అక్షరం న్యూస్:**
పర్యాటక కేంద్రంగా కనువిందు చేసే సుంకరికోటను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆకస్మికంగా పర్యటించారు సోమవారం మండలంలోని పెద్దరాతు పల్లి గ్రామంలోని సమ్మక్క సారలమ్మ ప్రాంతాన్ని,తెలంగాణ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు పర్యటించారు.పర్యటక కేంద్రంగా కనువిందు చేసే సుంకరికోట, భీముని గుండ్ల,పాదాల ను పరిశీలించారు. ఆ ప్రాంత విశిష్టతలను గురించి పిడిఆర్ యజమాన్యం దేవేందర్ రెడ్డి, విజేందర్ రెడ్డి, మంత్రికి తెలియజేశారు. అంతకముందు స్థానిక మదన పోచమ్మ ఆలయం లో సర్పంచ్ రవి కంటి లత సారయ్య మంత్రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ చైర్మన్ శ్రీపతి మొగిలిగౌడ్, కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ విష్ణు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## రూ. 4.76 కోట్ల గంజాయి కాల్చివేత..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలోని ఆరు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నమోదైన 47 కేసుల్లోని 953 కేజీల గంజాయిని కాల్చివేతకు ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాలు జారీ చేశారు. ఈ మేరకు స్టేషన్లలో కేసుల వారిగా గంజాయిని ఒక దగ్గరకు చేర్చి మొత్తంగా 953 కేజీల గంజాయిని ప్రభుత్వ అమోదిత ఏడబ్ల్యూఎం కన్సంటింగ్ లిమిటేడ్ కాల్చివేత పరిశ్రమలో సోమవారం కాల్చివేశారు. ఈకంపెనీలో తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలో ఉంది. కాల్చివేసిన గంజాయి విలువ రూ. 4.76 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు.ఖమ్మం జిల్లాలోని ఖమ్మం 1 ఎక్సైజ్ స్టేషన్‌లో 9 కేసుల్లో 42 కేజీలు, ఖమ్మం -2 స్టేషన్‌లో5 కేసుల్లో 57 కేజీల, మధిర స్టేషన్‌లోని 7 కేసుల్లో 193 కేజీల, కొత్తగూడం జిల్లాలోని పాల్వంచ స్టేషన్‌లో 2 కేసుల్లో 114 కేజీలు, మణుగూర్ స్టేషన్‌లో ఒక కేసులో 21 కేజీలు, భద్రాచలం స్టేషన్‌లో 23 కేసుల్లో 625 కేజీల గంజాయిని కాల్చి వేసినట్లు డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి..

**ఎన్నికల విధుల రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ కేంద్రంను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలి..
ప్రతి పోలింగ్ కేంద్రానికి సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వో లు బాధ్యత వహించాలి..
ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)**

మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను అధికారులు పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.





ఫిబ్రవరి 11న జిల్లాలో ఐదు మున్సిపాలిటీ లలో నిర్వహించే మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్, పెద్దతండాలోని ప్రియదర్శని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ సెంటర్ల లను కలెక్టర్ అనుదీప్ తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిబ్రవరి 10న ఎన్నికల సిబ్బంది అందించే సామాగ్రి పంపిణీకి ముందస్తు ప్రక్రియనుపై దిశానిర్దేశం చేశారు. పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, బ్యాలెట్ బాక్స్, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, పోలింగ్ రోజున ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా విధంగా వాహనాల ఏర్పాట్లుతో రూట్ ఆఫీసర్లు భాద్యత వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటూ, సమయానికి అనుగుణంగా సిబ్బందికి భోజనం ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పెద్ద మున్సిపాలిటీ అయిన ఏదులాపురం నందు ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన చేసుకొని విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్లు ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్స్ సీలింగ్, స్టాంగ్ రూం సెంటర్ కు తరలింపు తదితర అంశాల మీద పూర్తి అవగాహన ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే ఉండేలాగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన సదుపాయాలు భోజనం, పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. స్టాంగ్ రూం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలని, కౌంటింగ్ కేంద్రాల వద్ద నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందురోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఏదులాపురం రిటర్నింగ్ అధికారి నవీన్ బాబు, ఖమ్మం రూరల్ తహసీల్దారు రాంప్రసాద్, ఎంపీడివో లు సురేందర్, ఎర్రయ్య, మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ప్రియదర్శిని కళాశాల యాజమాన్యం నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# కొత్తగూడెం కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం ..

- కాంగ్రెస్ పార్టీ గెలుపు .... కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి మలుపు
- కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ....
- పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, డిసిసి అధ్యక్షురాలు
- తోటా దేవి ప్రసన్నతో కలిసి పాల్గొన్న
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ 17,25,31,34,37,45,56 డివిజన్ లలో పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు , స్థానిక నాయకులతో కలిసి డివిజనలలో విస్తృత ప్రచారం నిర్వహించిన పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, డిసిసి అధ్యక్షులు తోటా దేవి ప్రసన్న ,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ జగదీశ్వర్ రావు,టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు, ధర్మారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులుకోనేరు సత్యనారాయణ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి.కార్తీక్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని , కొత్తగూడెం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని వారి అంటూ , హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ , సిపిఎం శ్రేణులు , పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా వీడ్కోలు పార్టీ..

- **ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు ప్రిన్సిపల్ వాణి ..**







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 /వైరా ( అక్షరం న్యూస్)

వైరా వాణి వివేకానంద విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు ప్రిన్సిపల్ వాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పాఠశాల ప్రారంభించిన 20 సంవత్సరాలు కాలం నుండి పదవ తరగతి విద్యార్థులు అద్భుతమైన ఉత్తీర్ణత సాధించారని అలాగే ఈ సంవత్సరం కూడా మంచి ఉత్తీర్ణత సాధించి మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వీడ్కోలు పార్టీ అంటే ఈ పాఠశాల వదిలి వెళ్లిపోవడం కాదని మీ జ్ఞాపకాలు మీరు మాపై చూపించినటువంటి గౌరవ మర్యాదలు ఎల్లప్పుడూ మాతోనే ఉంటాయని పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు అలాగే వీడ్కోలు పార్టీని ఏర్పాటు చేసిన తొమ్మిదవ తరగతి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి ఈ కార్యక్రమంలో గాయని బేగం మేడం, కొరియోగ్రాఫర్స్ ఆర్కె, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ముద్దుబిడ్డకు మద్దతుగా ఇంటింటి ప్రచారం



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 09(అక్షరం న్యూస్)

సోమవారం పటాన్చెరువు నియోజకవర్గం లో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో చిట్కుల్ గ్రామంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి అయిన ముదిరాజ్ ముద్దుబిడ్డ డైనమిక్ లీడర్ నీలం మధు ముదిరాజ్ నీలం కవిత మద్దతుగా సోమవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొని అధిక మెజార్టీతో నీలం కవిత ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పిట్టల రవికుమార్ ముదిరాజ్ తో పాటు ఓదెల మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పని సుదర్శన్ ముదిరాజ్ మరియు జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఐలవేన వీరస్వామి ముదిరాజ్ లు పాల్గొని ప్రచార నిర్వహించారు ఈ సందర్భంగా పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపాలిటీలో హోరాహోరీగా జరుగుతున్న ఎన్నికల్లో చిట్కుల్ గ్రామ నాలుగో వార్డ్ నుండి పోటీ చేస్తున్న శ్రీమతి నీలం కవిత ముదిరాజును అత్యధికంగా మెజార్టీతో గెలిపించి ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్గా చేయడమే తమ లక్ష్యం అని అన్నారు తప్పకుండా మున్సిపల్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు 100% చేపడుతారని అన్నారు.

## ఏడో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి భారీ ర్యాలీ

- కొమ్ము సుధాకర్ ప్రచారానికి విశేష స్పందన




పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 9 -- అక్షరం న్యూస్

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొమ్ము సుధాకర్ చివరి రోజు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.ర్యాలీ సందర్భంగా కొమ్ము సుధాకర్ ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలుసుకుని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని, అదే విధంగా మున్సిపల్ స్థాయిలో కూడా అభివృద్ధిని వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కొమ్ము సుధాకర్ మాట్లాడుతూ, "ప్రజల సమస్యలే నా అజెండా. ఏడో వార్డును అభివృద్ధిలో ముందంజలో నిలబెట్టడమే నా లక్ష్యం. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తాను. కాంగ్రెస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం" అని అన్నారు.ప్రచారానికి మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఏడో వార్డులో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని స్థానిక నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఆధిక్య ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కేంద్రం తీసుకున్న చర్యలేంటి?

- **వెనుకబడిన జిల్లాల గుర్తింపు వివరాలను పార్లమెంట్‌లో కోరిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
- **లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)

న్యూఢిల్లీ: దేశంలో విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల గుర్తింపు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఆధిక్య ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో ఈ అంశాలను ప్రస్తావిస్తూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. దీనికి కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

### బాలికల కోసం ఈబీబీ ద్వారా అభివృద్ధి చర్యలు..

జిల్లాల స్థాయిలో కాకుండా మహిళల గ్రామీణ అక్షరాస్యత జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్న ప్రాంతాలను ఎడ్యుకేషన్ బ్యాక్వర్డ్ బ్లాక్స్ (ఈబీబీ)లుగా గుర్తించి అక్కడ విద్యా అభివృద్ధి చర్యలు అమలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.బాలికల విద్యకు ప్రాధాన్యం ఇస్తూ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా( కేజీబీవీ )లుఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 5,269 కేజీబీవీలు పనిచేస్తుండగా, వాటిలో 7.58 లక్షల మంది బాలికలు చదువుకుంటున్నారని తెలిపారు. ఇందులో గణనీయ సంఖ్యలో ఎస్సీ, ఎస్టి బాలికలు ఉన్నట్లు వెల్లడించారు.ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా ఇలా..అలాగే ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం, బ్లాక్ ల ద్వారా వెనుకబడిన ప్రాంతాల్లో విద్యతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి వివరించారు.

## ఆరో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి ప్రచార జోరు

- **వేన్నం సుజాత రవీందర్ ఇంటింటా ప్రచారం**



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 9 -- అక్షర న్యూస్

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో భారతీయ రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేన్నం సుజాత రవీందర్ చివరి రోజు సోమవారం ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలుసుకుని మద్దతు కోరారు.ప్రచార సమయంలో బి ఆర్ ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు.అభ్యర్థికి మద్దతుగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భర్త జూకంటి అనిల్, స్వామి వివేక్ పటేల్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.ఈ ప్రచారానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని పార్టీ శ్రేణులు తెలిపాయి.

## 11వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రచార హోరు

- **పూదరి లతా చంద్రశేఖర్ ప్రచారానికి విశేష స్పందన**



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 9 -- అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని 11వ వార్డులో భారతీయ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూదరి లతా చంద్రశేఖర్ చివరి రోజున ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటూ మద్దతు కోరారు.ప్రచారంలో భాగంగా పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ దాసరి మమతా రడ్డి లత చంద్రశేఖర్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బిర్ఎస్ ప్రభుత్వం హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, పట్టణాభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. 11వ వార్డులో తాగునీరు, డ్రైనేజీ, సీసీ రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పూదరి లతా చంద్రశేఖర్ మాట్లాడుతూ, "ప్రజల నమ్మకమే నా బలం. వార్డు అభివృద్ధే నా లక్ష్యం. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పనిచేస్తాను" అని అన్నారు.ఆమె ప్రచారానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని నినాదాలతో వాతావరణాన్ని హోరెత్తించారు. 11వ వార్డులో టిఆర్ఎస్ విజయం ఖాయమని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## అభివృద్ధి ముందుకు సాగడానికి, సంక్షేమ ఫలాలు

# అందరికీ చేరడానికి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి ...

- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆలోచన చేసే ప్రభుత్వం మాది ...
- అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చాం ..
- మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎన్ని వేల కోట్లయినా ఇస్తాం..
- ప్రజా ప్రభుత్వంలో పట్టణాల్లో ప్రశాంత వాతావరణం..
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)

మధిర పట్టణం లో మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ..రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ఒడి ఒడిగా ముందుకు సాగడానికి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు చేరడానికి ఎన్నికలు జరుగుతున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మధిర పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్, విద్యా రెండు శాఖలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నాయి వారు ఈ రెండు శాఖలపై ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు. మురుగు నీటిని శుద్ధి చేసేందుకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎస్టీపీలు మంజూరు చేశారని, పట్టణాల్లో ఆసుపత్రులు, విద్యావ్యవస్థ, ఎలక్ట్రిసిటీ ఈ రంగాల్లో ప్రపంచంలో వస్తున్న పరిణామాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.గత ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ప్రతినెలా 15వ తారీకు తర్వాతే వచ్చేవి కానీ మేము అధికారంలోకి రాగానే ప్రతి నెల మొదటి తారీకునే టెన్షనుగా ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జీతాలు జమ చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం కృషి చేస్తుంది, ఉద్యోగుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా కార్యక్రమాన్ని అమలు చేయబోతున్నాం ఇవన్నీ నిరంతరం కొనసాగాలి, ఉద్యోగులు ప్రభుత్వంతో కలిసి నడవాలి ఉద్యోగ వర్గాలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని డిప్యూటీ సీఎం కోరారు. 2047 విజన్ డాక్యుమెంట్ ను ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌లో విడుదల చేశాం. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాం ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుకుందని తెలిపారు. రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన వారు పట్టణాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు అన్ని రంగాలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచాలన్న ఆలోచనలను గత ప్రభుత్వం చేయలేదని అన్నారు. అటువంటి వారికి ఓట్లు వేస్తే సన్న బియ్యం పోయి తిరిగి మొద్దు బియ్యం వస్తాయి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉండదు, ఉద్యోగుల జీతాలు ప్రతినెలా 15వ తారీకు తర్వాతే పడతాయి అన్నారు. గతంలో అధికారంలో ఉన్నవారు పట్టణాల్లో వాళ్లను ఇబ్బందులకు గురి చేశారు శాంతి భద్రతలు లేకుండా పోయాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు జవాబుదారీగా ఉండాలని శాంతియుత వాతావరణం లో పట్టణాలు అభివృద్ధి చెందాలని అధికారులను ఆదేశించాము, అంతటా ప్రశాంత వాతావరణం నెలకు ఉందని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ నగరాలు పట్టణాలన్నిటిలో సాధ్యమైనంత మేరకు మౌలిక సదుపాయాలను, మెరుగైన వసతులు కల్పిస్తూ ముందుకు పోతుందని తెలిపారు. అర్హత కలిగిన పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చామని, బహిరంగ మార్కెట్లో 55 రూపాయలు కిలో పలికే మేలు రకం బియ్యాన్ని ప్రతి కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున లెక్కగట్టి పంపిణీ చేస్తున్నామని తెలిపారు.డబ్బులు ఆదా అయితే కుటుంబంలో సభ్యుల అవసరాలు తీరుతాయన్న ఆలోచనతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం లబ్ధిదారుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు ప్రతినెల ఆ విధులు చెల్లిస్తుందని వివరించారు. వడ్డీ లేని రుణాల కింద రాష్ట్రంలోని మహిళలకు 27 వేల కోట్ల విలువైన చెక్కులను ఇప్పటికే పంపిణీ చేశామన్నారు. ఎన్ని సంఘాలు ఏర్పాటు చేసుకున్న, ఎన్ని వేల కోట్లయినా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారితో సోలార్ విద్యుత్ ఉత్పత్తి, పెట్రోల్ బంకుల నిర్వహణ, కుటీర పరిశ్రమలు పెట్టించడం, బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ రుణాలు ఇప్పించడం వంటి పనులు చేపట్టామన్నారు. నగరంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పించాము మహిళల పక్షాన ప్రతి నెల ఆర్టీసీకి ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. ఉత్పత్తి రంగానికి కావలసింది నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు ఇ0దుకు అవసరమైన అన్ని రకాల చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ముందుకు పోతుందని ఫలితంగా రాష్ట్రంలో కుటుంబ జీవన పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలంటే స్కిల్స్ ఉన్న కోర్సులు నేర్పించాలి అందుకే రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని, ఇవన్నీ కార్పొరేషన్లు, మున్సిపల్ కేంద్రాల్లోనే ఉన్నాయని తెలిపారు. రాబోయే 50 సంవత్సరాలకు మధిర పట్టణ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి రాజకీయాలు వద్దు.. అభివృద్ధి మాత్రమే ప్రధానం అన్నారు. వరద నీరు మధిర పట్టణంలోకి రాకుండా భారీ రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని, వైరా నదినీ టూరిజం ప్రాజెక్టుగా అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ పార్క్, ఫుడ్ కోర్ట్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక స్మశాన వాటిక, మురుగునీరు కనబడకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, భారీ వర్షాలు వరదలు వచ్చిన విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా అండర్ గ్రౌండ్ కేబుల్ ద్వారా విద్యుత్ సరఫరా ఒంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మురుగునీరు, వరద నీరు కలిసి పారకుండా శుద్ధి చేసి బయటకి వదిలేందుకు ఎస్టిపి నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. మధిర పట్టణానికి ప్రవేశించే మార్గాల్లో ఆహ్లాదకర వాతావరణ ఉండేందుకు పార్కులు నిర్మిస్తున్నామని తెలిపారు. మై మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం ..

- కాంగ్రెస్ పార్టీ గెలుపు .... కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి మలుపు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని
- కాంక్షిస్తూ పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి కార్నర్ మీటింగులలో పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు ..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్ పాల్వంచలోని 2,3,4,5,6 డివిజన్ లలో పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ బలపరిచిన ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక నాయకులతో కలిసి డివిజనలలో విస్తృత ప్రచారం నిర్వహించిన పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి,టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని , కొత్తగూడెం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని వారి అంటూ , హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ , సిపిఎం శ్రేణులు , పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



## ఓటర్లను ఆలోచించేలా చేసిన తోట ఫణింద్ర

- కష్టంవస్తే మీ అందరి ఇంట్లో పెద్ద కొడుకుగా తోడుంటా
- చనిపోయిన అమ్మ గుర్తుగా వార్డుకి అంబులెన్స్ సదుపాయం
- పాలకుడిని కాదు సేవకుడిగా పనిచేస్తా
- కాంగ్రెస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి
- 17వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి తోట ఫణీంద్ర



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 09 అక్షరం న్యూస్

పైసలకు ఆశపడి ఓటు వేస్తే మోసపోతామని వార్డు ప్రజలకి ఎంత కష్టం వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. చనిపోయిన మా అమ్మ గుర్తుగా 17వార్డు ప్రజలకు ఆపద సమయంలో రాష్ట్రంలో కానీ ఇతర రాష్ట్రాలకు కానీ అంబులెన్స్ సదుపాయం కల్పిస్తానని వైకుంఠ రథం. చనిపోయిన వారి కుటుంబానికి ఇబ్బంది కలగకుండా ఖననం చేయడానికి కట్టెను అందిస్తామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తోట ఫణీంద్ర. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు. ఎమ్మెల్యే విజయరమణరావు సహకారంతో 17వ వార్డులో కోటి లక్ష రూపాయలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎలక్షన్స్ ప్రచారంలో ఓటర్లు ప్రజలు ఆలోచించేలా చేసిన ప్రచారం అకట్టుకుంటుంది 17వ వార్డులో ప్రజలకు కష్టంలో సంతోషంలో ఇంట్లో పెద్దకొడుకుగా తోడుంటానని కాంగ్రెస్ అభ్యర్థి అన్నారు. అనంతరం తోట ఫణింద్ర మాట్లాడుతూ నా మీద పోటీ చేసే ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అందులో వాస్తవం లేదని రౌడీ తాగుబోతు అంటూ నా మీద అబద్దపు ప్రచారాలు చేస్తూ ప్రజలను ఓట్లు అడుగుతున్నారని అన్నారు. నాకు వ్యక్తిగతంగా కానీ పరోక్షంగా కానీ ఎవరు శత్రువులు కారని అందరు మిత్రులే అని వారు చేసిన చేసిన అసత్య ఆరోపణలకు కన్నీటి పర్యంతమయ్యారు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసి మరోసారి ఓడ కొట్టాలని చూస్తున్నారన్నారు కాంగ్రెస్ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపిస్తే నేను చెప్పినవి మాట తప్పకుండా ఎమ్మెల్యే సహకారంతో చేస్తానని అన్నారు. డబ్బుకి మద్యానికి ఆశపడి ఓటేయకండి అని అన్నారు అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంగుల వెంకటేష్, తోట ప్రత్యూష, గంగుల రాకేష్, సంపత్, దేవేందర్ అర్జున్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్దమ్మనగర్ చందపల్లి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రారంభ దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే మెరుగైన జీవనం పొందవచ్చు....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- స్వస్త్ మహిళ స్వస్థ్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)

ప్రారంభ దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే చికిత్స విజయవంతంగా పూర్తి చేసుకొని మెరుగైన జీవనం పొందవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో యువికెన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వస్త్ మహిళ స్వస్థ్ భారత్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించడం చాలా కీలకమని, ప్రాథమిక దశ దాటితే ఆరోగ్య పరిస్థితి విషమం అవుతుందని అన్నారు. కలెక్టరేట్ లో 30 సంవత్సరాలకు పైగా వయస్సు ఉన్న ప్రభుత్వ మహిళ అధికారులు, ఉద్యోగులకు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేసేందుకు క్యాంప్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారికి కలెక్టర్ సూచించారు. క్యాన్సర్ లేటుగా గుర్తించి చికిత్స పొంది మనం బ్రతికినప్పటికీ మన లైఫ్ స్టైల్ లో చాలా ఇ బ ్బ ం ద ు ల ు ఎదురవుతాయని కలెక్టర్ తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ యంత్రాలను అందించిన యువికెన్ ఫౌండేషన్ కు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ యంత్రం ద్వారా ఆరోగ్య మహిళ శిబిరాలలో మహిళలను స్క్రీన్ చేసి అనుమానితులుగా ఉన్న వారికి అవసరమైన నిర్ధారణ పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ వ్యాధిని గుర్తించిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.





యువికెన్ ఫౌండేషన్ రీజినల్ మేనేజర్ డాక్టర్ షహనాజ్ భాను మాట్లాడుతూ..స్వస్త్ మహిళ స్వస్థ్ భారత్ లో భాగంగా గత ఒకటిన్నర సంవత్సరాలుగా దేశంలోని వివిధ ప్రాంతాలలో యువికెన్ ఫౌండేషన్ తరపున కేన్సర్ పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలోని 4 పి.హెచ్.సి. ల పరిధిలో 14 వేల మంది మహిళలకు స్క్రీన్ చేసి 200 మంది అనుమానితులకు నిర్ధారణ పరీక్షలు చేస్తే ఇద్దరికీ బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ జరిగిందని అన్నారు. బ్రెస్ట్ కేన్సర్ ను చెక్ చేసే యంత్రాన్ని నేడు జిల్లా యంత్రాంగానికి అప్పగిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. రామారావు, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ. డా. చందునాయక్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ

- రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న వైద్యాధికారులు..
- లక్ష్మీపురం గ్రామంలో పశు వైద్య శిబిరం అభినందనీయం...
- సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ / ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఎంతో సర్పంచ్ అచ్చమ్మ అభినందనీయమని అన్నారు. సోమవారంఉచిత పశువైద్య శిబిరాన్ని ఆమె పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అచ్చమ్మ మాట్లాడుతూ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు రక్త పరీక్షలు, దూడలకు నత్తల మందుల పంపిణీ, వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం ఎంతో అభినందనీయమని ఆమె అన్నారు . ఈ పశు వైద్య శిబిరంలో రైతులు తమ పశువులకు పరీక్షలు నిర్వహించి వృషభరాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఎండి అన్వాస్, మాజీ సర్పంచ్ ఓబుల సీతారాంరెడ్డి, ఉప సర్పంచ్ బండి బారసౌరి, శీలం ముత్తారెడ్డి, శీలం అంజిరెడ్డి, శీలం కృష్ణా రెడ్డి, పశువైద్య సిబ్బంది . నాగరాజు, గోపాల మిత్రులు లక్ష్మణరావు, టి. వెంకటేశ్వర్లు, డి. వెంకటేశ్వర్లు, బాబురావు, దాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి..

- ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..
- మీడియా సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ముగియడంతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ తేదీన జరగబోయే ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని 33 డివిజన్లలో 34,000/- ల రూపాయల విలువగల 40 లీటర్ల మద్యాన్ని, 2,70,000/- రూపాయల విలువ గల 5.5 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ను ఉల్లంఘించినందుకు గాను మూడు కేసులు నమోదు చేయడం జరిగిందని,110 కేసుల్లో 258 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందని వివరించారు.33 డివిజన్లలోని 41 పోలింగ్ స్థానాలలో 110 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇందులో 65 పోలింగ్ కేంద్రాలు సున్నితమైనవిగా,45 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోభ్ పెట్టే విధంగా ఎవరైనా మద్యం నగదు ఇతరత్రా వస్తువులను సరఫరా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా శాంతిభద్రతలకు విగాథం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

## ఏదులాపురంలో పీఎస్ఆర్ యూత్ 'బైక్ ర్యాలీ' సక్సెస్..



ఖమ్మం/ ఫిబ్రవరి/9/ ధర్మ ఘంట

ఏదులాపురం : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీఎస్ఆర్ యూత్ ఖమ్మం నగర అధ్యక్షుడు దుంపల రవి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ విజయవంతమైంది. మారెమ్మ గుడి నుంచి వెంకటగిరి క్రాస్ రోడ్డు వరకు వందలాది బైక్లతో కాంగ్రెస్ శ్రేణులు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కల్లెం వెంకట్ రెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, ఇమామ్, మజీద్, ఏనుగు మహేష్ పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. పీఎస్ఆర్ యూత్ అధ్యక్షుడు దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీతో ఏదులాపురం పురవీధులన్నీ 'జై కాంగ్రెస్' నినాదాలతో హోరెత్తాయి. యువత పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ర్యాలీ ఆద్యంతం జోష్గా సాగింది.

# సింహం గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడండి

- ప్రతి ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి ఒక లక్ష రూపాయలు సాయం
- చందపల్లిలో కొలిపాక చిరంజీవి కార్నర్ మీటింగ్



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 06 అక్షరం న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీల అబద్ధపు మాటలతో ప్రజలు నాయకులు విసుగు చెందరని మోసం చేయడంలో రెండు పార్టీల నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు కొలిపాక చిరంజీవి. అపదలో అండగా ఉంటానని ఇంట్లో కష్టం వస్తే ప్రజలకు ఎల్లప్పుడూ తోడుంటా అని తెలిపారు పెద్దపల్లి పట్టణంలోని చందపల్లిలో వార్డులో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా చందపల్లిలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారానికి అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ చైర్మన్ అభ్యర్థి ముఖ్య అతిధిగా పాల్గొని కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్ళీ మోసపోతాము అన్నారు ప్రతి మహిళను కోటిశ్వరులు చేస్తా అన్నారని 2500 ప్రతి మహిళాకు ఇస్తా అని గొంతుకోశారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు కాంగ్రెస్ అభ్యర్థులు ఓటు కోసం వస్తే బాకీ పడ్డ డబ్బులు అడిగి ఓట్లు అడగాలని ప్రజలకు సూచించారు నమ్మి మోస పోతే మరో మూడు సంవత్సరాలు గోసపడుతామన్నారు. సింహం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో 17 వార్డు అభ్యర్థి కొలిపాక చిరంజీవిని గెలిపించాలని కోరారు. 17 వార్డు అభ్యర్థిగా గెలిపిస్తే మేనమామ కానుక కింద లక్ష రూపాయల ఇస్తా అని అన్నారు. ఆడపిల్ల పుడితే వారికి కానుకగా ఇరవై వేలు. అబ్బాయి పుడితే పది వేలు ఈస్తామన్నారు. పెద్దమ్మనగర్ కి స్మశాన వాటికకు 5 గుంటల భూమి సొంత డబ్బులతో కోనివ్వడం జరుగుతుంది అన్నారు. ఓటు మీది సేవ మాది అని అన్నారు యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలుదాసరి రాజయ్య, మాజీ వార్డ్ మెంబర్ కొలిపాక సతీష్, కొలిపాక మొండయ్య, నర్సయ్య, గణవేనా నర్సయ్య, చీకట్ల బీమరాజు, చందపల్లి మహిళలు ప్రజలు భారీగా సంఖ్యలో పాల్గొన్నారు

# ముందంజలో కాంగ్రెస్ అభ్యర్థి అనిత...

- 23 వార్డు సత్యనారాయణపురంలో అనితకు ఆదరణ ..
- క్లాసు, మాసు కాంగ్రెస్ వైపే మొగ్గు...



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 23వ వార్డు సత్యనారాయణపురం ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థి పోకబత్తిన అనితకు పట్టం గట్టటానికి సిద్ధమయ్యారు.. సత్యనారాయణపురం వార్డులో ఉన్న 1827 ఓటర్ మహాశయులు ఇప్పటికే తమ ఓటు వేసే అభ్యర్థిని నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోకబత్తిన అనిత కు ఉద్యోగులు, మహిళలు, యువత మద్దతుగా నిలవడంతో గెలుపు నల్లేరుపై నడకేనని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### ఒకవైపు మాసు ...మరొకవైపు క్లాస్

ఏదలాపురం మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లు ఇటు మాస్ లోను ..అటు క్లాస్ లోను ఉన్నారు.



ఇందిరమ్మ కాలనీ, జంగాల కాలనీ, సత్యనారాయణపురం పరిధిలో మాస్ ఓటర్లు ఉండగా రాఘవేంద్ర నగర్, గాయత్రి నగర్ ,సాయి నగర్ వెంచర్లలో విద్యావంతులు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో ఉన్నారు. మాస్ లో సాంప్రదాయ కాంగ్రెస్ ఓటర్లు ఉండగా క్లాసులో అభివృద్ధిని కాంక్షించే ఉద్యోగస్తులు , విద్యావంతులు ఉండటంతో అధికార పార్టీకి మద్దతుగా ఉందామని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.



### అభివృద్ధి కోసం కాంగ్రెస్ కు అండగా..

నూతనంగా ఏర్పడ్డ కాలనీలలో రోడ్లు ,డ్రైనేజీ ,వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులు జరగాలంటే అధికార పార్టీకే మద్దతుగా ఉండాలనే నిర్ణయానికి ఓటర్ మహాశయులు వచ్చినట్లుగా పలు సర్వేల్లో వెల్లడైంది. సాయి నగర్ ,రాఘవేంద్ర నగర్, గాయత్రి నగర్ తదితర ప్రాంతాలలో కొత్తగా వెంచర్లు వెలిశాయి .వందల సంఖ్యలో నూతన కుటుంబాలు ఈ ప్రాంతాల్లో సెటిల్ అయ్యాయి. వీరందరూ అధికార పార్టీకి అండగా ఉంటే తమకు అభివృద్ధి జరుగుతుందనే నిర్ణయంతో కాంగ్రెస్ అభ్యర్థి అనితకు మద్దతు పలకడానికి ముందుకు వస్తున్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక దృష్టి ఈ మున్సిపాలిటీపై పెట్టడంతో ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలవడం సునాయాసంగా మారిందని సర్వేలన్నీ వెల్లడిస్తున్నాయి.

# ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత కాంగ్రెస్ దే

- ప్రచారంలో పాల్గొన్న కోరం కనకయ్య మువ్వా విజయబాబు మల్లిబాబు యాదవ్..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 (అక్షరం న్యూస్)

గతంలో ఎన్నో పార్టీలు మున్సిపాలిటీని కైవసం చేసుకున్నప్పటికీ, ఏమాత్రం అభివృద్ధి చేయలేకపోయిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని, ప్రస్తుత ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీని హస్తగతం చేసుకుంటుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచార ప్రచార పర్వం సోమవారంతో ముగియనుండగా ఇల్లందు మున్సిపాలిటీలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఎలాగైనా మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా కోరం కనకయ్య మువ్వా విజయ్ బాబు మల్లి బాబు యాదవ్ డప్పుల మోతలతో, కోలాట నృత్యాలతో, కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ ఓటర్లను ఆకర్షిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుండి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు, ఈ బడ్జెట్లో పెన్షన్ల పెంపు ప్రక్రియ, అదేవిధంగా రైతుబంధు, లాంటి పథకాలు అమలు అవుతాయని, కేవలం రెండు సంవత్సరాల లోనే మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా 6 గ్యారంటీల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని, వ్యక్తిగతంగా రాష్ట్ర మంత్రివర్యులు మనందరి, అభివృద్ధిని కాంక్షించే అభివృద్ధి ప్రదాత పొంగులేటి శీనన్న తో మాట్లాడి ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లు, అభివృద్ధి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేసి, ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధిని చేయకుండా ఆ పార్టీ నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారని, ఇల్లందు అభివృద్ధి నిధులపై దృష్టి పెట్టకుండా వారి సొంత అభివృద్ధిపై దృష్టి పెట్టిన బిఆర్ఎస్ నాయకులను ఏం అభివృద్ధి చేశారని నిలదీయాలని, కారు మూడు ముక్కలయ్యే పరిస్థితి వచ్చిందని, వారి మాటలు ఎట్టి పరిస్థితుల నమ్మవద్దని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 11 12 13 వ వార్డుల అభ్యర్థులు రంప రమ్య మడుగు సాయి సుధా, వెంకటలక్ష్మి జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, ధనియాకుల హనుమంతరావు, రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి తోటకూరి శివయ్య గింజల నర్సిరెడ్డి, గుజ్జర్లపూడి రాంబాబు నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యం, శంకువార్ మోహన్, ఫ్రాన్సిస్, శంకువార్ రాజు, బంటు ఐలయ్య, బాల ప్రసాదు ఎర్రం కుమార్, కోపెల్ల రవి, గంగరాజు, నన్నే బోయిన రవి మద్ది జంపయ్య,, మడుగు సాంబ, హరిబాబు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు







# తీర్థయాత్రికుల కొరకు ప్రత్యేక రైళ్లు ఐఆర్‌సీటీసీ

మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 9 /అక్షరం న్యూస్ –

తీర్థయాత్రలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక పర్యాటక రైళ్లను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఐఆర్‌సీటీసీ -- టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ తెలిపారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి యం. కృష్ణమూర్తి, రైల్వే శాఖ అధికారులతో కలిసి రైల్ టూర్ ప్యాకేజీలకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం మార్చి 21, ఏప్రిల్ 14 తేదీల్లో రెండు ప్రత్యేక పర్యాటక ప్యాకేజీలను 'భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు' ద్వారా హైదరాబాద్ నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్యాకేజీ మార్చి 21న ప్రారంభమై 28 వరకు కొనసాగుతుందని, ఇందులో తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేండ్రం, తిరుచ్చి, తంజావూరు వంటి పుణ్యక్షేత్రాల దర్శనం కల్పిస్తామని చెప్పారు. ఈ యాత్రకు సాధారణ తరగతి టికెట్ ధర రూ.14,700, 3 ఏసీ రూ.22,300, 2 ఏసీ రూ.28,700గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రైలు సికింద్రాబాద్, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా ప్రయాణిస్తుందని వివరించారు.రెండో ప్యాకేజీ ఏప్రిల్ 14న ప్రారంభమై 24 వరకు కొనసాగుతుందని, ఇందులో ఉజ్జయిని (మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్), ద్వారక



(నాగేశ్వర్), సోమనాథ్, పుణే (భీమశంకర్), నాసిక్ (త్రయంబకేశ్వర్), ఔరంగాబాద్ (గ్రీష్ణేశ్వర్) వంటి సప్త జ్యోతిర్లింగాల దర్శనం కల్పిస్తామని తెలిపారు. ఈ యాత్రకు సాధారణ తరగతి టికెట్ ధర రూ.17,600, 3 ఏసీ రూ.26,700, 2 ఏసీ రూ.34,600గా నిర్ణయించినట్లు చెప్పారు. ఈ రైలు సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముద్ఖేడ్, నాందేడ్, పూర్ణ మీదుగా ప్రయాణిస్తుందని తెలిపారు.ఈ పర్యాటక ప్యాకేజీలలో రైలు ప్రయాణం, బస్సు సౌకర్యం, హోటల్ వసతి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, తాగునీరు, టూర్ ఎస్కార్ట్ సేవలు, ప్రయాణ భీమా పూర్తిగా ఉచితంగా అందిస్తామని చెప్పారు. ప్రతి రైలులో 639 మంది ప్రయాణికులు ఉంటారని, ప్రతి 70 మందికి ఇద్దరు సమన్వయకర్తలు, ప్రతి కోచ్‌కు ఒక సెక్యూరిటీ గార్డు, సీసీ కెమెరాలతో భద్రత ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టికెట్లు బుక్ చేసుకోవాలనుకునే వారు 9701360701, 9281030727, 9281030759 నంబర్లను సంప్రదించవచ్చని, మరిన్ని వివరాలకు ఞఞఞ.ఱతీష్ఠి-శీబతీఱం.ఎశీ? వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని

# 12న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

- **సమ్మెను జయప్రదం చేయాలి సిఐటీయు జిల్లా అధ్యక్షులు యు.శ్రీనివాస్**

చొప్పదండి /కరీంనగర్,ఫిబ్రవరి 09 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండల కేంద్రంలో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని సిఐటీయు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా అధ్యక్షులు యు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా ట్రంప్ తో చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని దేశ ప్రజలకు కార్మిక వర్గానికి నష్టపరిచే విధంగా ఉన్నది మన దేశ లో ఉన్న వాణిజ్య సరుకులను విదేశాలకు సరఫరా చేయడానికి పన్నులు విధిస్తూ విదేశాల సరుకులు మన దేశానికి దిగుమతి చేసుకోవడానికి పన్నులు లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవచ్చు అని నిర్ణయాన్ని ఒప్పందాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకపోతే మూడు వర్గ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.అదేవిధంగా కార్మిక వర్గానికి నష్టపరిచే నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని ఈనెల 12వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయబోతున్నారు.ఈ సందర్భంగా అన్ని రకాల కార్మికుల్లో విస్తృతంగా ప్రచారం చేసి 12 తేదీన చొప్పదండి మండల కేంద్రంలో ర్యాలీ సభ ఏర్పాటు చేయాలని పెట్టుబడుదారి వ్యవస్థకు ఏర్పడిన అమెరికన్ సామ్రాజ్యవాదులు భారతదేశంపైకి నెడుతుంటే భారత గుత్తపెట్టబడుదారులు కార్మికుల పైకి రైతంగం పైకి నెడుతున్నారని,అందుకే ఈ కార్మిక రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్, విబి రామ్ జీ చట్టం రద్దు, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లుల ఉపసంహరణకై జరిగే ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత 11 సం.రాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలారాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసిందన్నారు. 11 సం.రాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చిందన్నారు. అత్యంత ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్ లను అమలు, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, విబి జి రామ్ జి చట్టం, బీమా రంగంలోనికి 100శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి, అణు రంగంలోనికి ప్రవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ అణు చట్టం చేసిందన్నారు. వీటికి వ్యతిరేకంగా, 29 చట్టాల స్థానంలో తెచ్చిన ఈ 4 కోడ్ లను ఉపసంహరించుకునే వరకు ఉద్యమం కొనసాగిద్దాం అన్నారు. కార్పొరేట్ సంస్థలు తమ స్వలాభం కొరకే తప్ప కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడం, సామాజిక న్యాయం పాటించడం, (రిజర్వేషన్లు) సామాజిక బాధ్యత నిర్వర్తించడం, పన్నులు సక్రమంగా చెల్లించడం లాంటి పనులు చేయకుండా అక్రమ మార్గల ద్వారా బిలియనీర్లుగా మారుతున్నారని, 162 కుటుంబాలు 25 శాతం దేశ సంపదను కల్గి ఉన్నారని అన్నారు. దేశ వేశారంగాన్ని తీవ్రంగా దెబ్బతీసే పద్ధతిలో అమెరికాతో మరియు యూరోపియన్ యూనియన్ తో ఒప్పందం చేసుకుందని విమర్శించారు. దేశ స్వతంత్ర




ఉద్యమంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడితే దేశభక్తి ముసుగులో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదులకు సాగిల పడుతుందన్నారు. ఇది దేశంలోని కోట్లాదిమంది కార్మికులకు, రైతులకు తీవ్రంగా నష్టం చేసే చర్యలు అన్నారు. సార్వత్రిక సమ్మె సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ సభ నిర్వహించనున్నామని తెలిపారు. ఇప్పటికే యూనియన్ల జనరల్ బాడీలు, బుక్లెట్స్, కరపత్రాల పంపిణీ, సమ్మె నోటీసులు ఇవ్వడం వంటి సన్నాహకాలు పూర్తి చేశామన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకునేతరవర్కు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటీయు చొప్పదండి మండల కన్వీనర్ గంగిపల్లి కుమార్, కో కన్వీనర్ మారంపల్లి నాగభూషణం,కమిటీ సభ్యులు దుస నర్సింగ్,శ్రీనివాసు గుండేటి శేఖర్ పెద్ది రవి,రమేష్,ఎమ్.సత్తయ్య ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ కి వినత పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ సిటీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్ ...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9 అక్షరం న్యూస్)

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ రంజాన్ నెల ప్రారంభం ది.19-02-2026 నుండి 20-03-2026 వరకు ఖమ్మం నగరము,నియోజకవర్గంలోని రఘునాధపాలెం మండలముతో మొత్తం మసీదులు సుమారుగా 70 వరకు ఉండాయి. ఖమ్మంలో 60 నుండి 70 వేల మంది చిన్న పెద్దలు కలిసి నెల మొత్తం ఉపవాసదీక్షలు చేసుకుంటారు. అందుకు గాను ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరము కూడా అన్ని మసీదులు డీప్ క్లినింగ్,చుట్ట ప్రక్కల చీకటికలేకుండా వీధిలైట్లు, నగరంలో ఖబరస్తాన్లు శుభ్రపర్చుట,ప్రతి రోజు తెలవారుజవాన 4-00 గంటల నుండి రాత్రి 12 గంటల వలరకు 5 పుటలు సమాజా, రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు తరాని సమాజు ఖురాన్ పఠనము ఉంటుంది. ఇట్టి కార్యక్రమాలకు పిల్లలు,పెద్దలు వచ్చే, పోయే సయమల్లో మనకు ప్రధాన సమస్య కోతులు, కుక్కలు అవి దారుణంగా ఇబ్బంది పెడుతుంటాయి. వాటిని తొలగించుకోనుటకు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని కోరుతూన్నాను.రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం నగర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ అధ్వర్యంలో గతంలో జిల్లా కలెక్టర్ ద్వారా కార్పోరేషన్ కమీషనర్ ద్వారా మంజూరు కాబడి ఉన్న నగరానికి నాలుగు దిక్కుల ఖబ్రస్తాన్లు మంజూరి చేయించి వాటి తగు పనులు అనగా ప్రహారి గోడలు,కరెంటు లైట్లు, బోర్లు మరియు అందులో రెండు గదులు నిర్మాణము కోరుకు మంత్రి ఆదేశాలు ఇచ్చురు.అవి నేటి వరకు ఎటువంటి పనులు ప్రారంభం కాలేదు.ఖమ్మం నగరంలో ప్రభుత్వపరంగా జనాజా బండి ఒక్కటే ఉంది,అందుకు జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని మరో రెండు వాహనాలు కోరాము, ఒక్క



వాహనము మంజూరి అయినది టెండర్ కూడా అయినది, కాని పరిగణలోనికి రాలేదు.కాబట్టి అట్టి విషయమును మరోక్కసారి దృష్టిని సారించగలరని కోరుతున్నాము.రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం వారి ప్రత్యేక ఫండ్ ద్వారా ముందు జాగ్రత్తగా అలోచనతో ఖమ్మం నియోజకవర్గంలోని అన్ని మసీదుల మరమ్మతులకు గాను ఒక్కేక మసీదుకు లక్ష రూపాయల చొప్పున ఇప్పించడం జరిగింది. ఇట్టి ప్రక్రియ ప్రతి సంవత్సరము లక్ష చొప్పున ఇవ్వడం కోరకు ప్రత్యేకంగా నిధులు మంజూరి చేయించుటకు ప్రయత్నించి ఒక సంవత్సరము ఇచ్చినారు. రెండవ సంవత్సరము మంజూరి అయినాయి కాని అవి మ్యలోనే అగిపోయాలు,ప్రస్తుతము 3వ సంవత్సరము కూడా వచ్చినది. కావున మైనార్టీలను దృష్టిలో పెట్టుకోని ఈ సారి మసీదుల మరమ్మతురము పేద మైనార్టీలకు రంజాన్ తోఫా,కిట్లు ఇప్పించుట ప్రభుత్వం ద్వారా సహకరించగలరు.రంజాన్ నెలలో జాగరము రోజన మరియు రంజాన్ పండుగ రోజు ఈద్గాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్రభుత్వ అధికార యాంత్రంగా ద్వారా కట్టు దిట్టమైన ఏర్పాటు చేయగలరు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మహమ్మద్ సయ్యద్ ఫరీద్ ఖదిరి ఎస్ కే రియాజ్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## 20వ తేదీలోగా రైతులు పత్తి విక్రయించాలి

- **జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాహబుద్దీన్**

మంచిర్యాల జిల్లా /మంచిర్యాల / ఫిబ్రవరి 9 /అక్షరం న్యూస్ –

జిల్లాలోని రైతులు తమ వద్ద ఉన్న పత్తిని ఈ నెల 20వ తేదీలోగా విక్రయించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాహబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 2025--26 పత్తి సీజన్‌కు సంబంధించి కనీస మద్దతు ధరతో రైతుల వద్ద నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో రైతులు తమకు సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ఈ నెల 20వ తేదీలోపు పత్తిని విక్రయించాలని ఆయన సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని రైతులకు అందించడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి తమ వద్ద ఉన్న పత్తిని సకాలంలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర లాభాన్ని పొందాలని జిల్లా మార్కెటింగ్ అధికారి కోరారు.

## చొప్పదండి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా


- **చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి /కరీంనగర్, ఫిబ్రవరి 09 (అక్షరం న్యూస్)

చొప్పదండి మున్సిపల్ కు అత్యధిక నిధులు తీసుకువచ్చి చొప్పదండి మున్సిపల్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. చొప్పదండి పట్టణంలో మినీ స్టేడియం నిర్మాణానికి, కుడి చెరువు మినీ ట్యాంక్ బండ్ గా తీర్చి దిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. గుమ్లాపూర్ లో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభలో చొప్పదండి మున్సిపల్ అభివృద్ధికి కావలసిన పనుల వివరాల జాబితాను ముఖ్యమంత్రికి అందజేశానని, చొప్పదండిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు .11 వ తేదీన జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## గ్రామంలో విద్యుత్ సమస్యలపై డి ఈ కి వినతి పత్రం ఇచ్చిన సర్పంచ్



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 09(అక్షరం న్యూస్ )

ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో విద్యుత్ సమస్యలపై అదేవిధంగా నియామకంపై తక్షణమే చర్యలు తీసుకొని విద్యుత్ సమస్యలను పరిష్కరించి జేఎల్ఎం ను నియమించాలని డి ఈ కి వినతి పత్రం ఇచ్చిన గూడెం సర్పంచ్ చిట్ల రామ్ ముదిరాజ్ ఈ సందర్భంగా చిట్ల రామ్ ముదిరాజ్ మాట్లాడుతూ తక్షణమే స్పందించిన డి ఈ విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని అదేవిధంగా జేఎల్ఎం ను కూడా నియమిస్తామని చెప్పారని సర్పంచ్ అన్నారు కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప్పుల ప్రశాంత్ తిప్పారపు రాజేందర్ కర్ర శ్రీధర్ లు పాల్గొన్నారు

## గెలుపు దిశగా దూసుకెళ్తున్న ఐదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి

- **అభివృద్ధే లక్ష్యంగా ప్రచార మంత్రం జపిస్తున్న గుజ్జుల కుమార్**
- **చెయ్యి గుర్తుకే జైకొడుతున్న ఓటర్లు**



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 9 అక్షరం న్యూస్;

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గుజ్జుల కుమార్ గెలుపు బాటలో వేగంగా దూసుకెళు న్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి లభిస్తున్న స్పందన ఆయన విజయావకాశాలను మరింత బలపరుస్తోంది.స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అండదండలతో, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో ఐదో వార్డులోని ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని గుజ్జుల కుమార్ ఓటర్లకు భరోసా ఇస్తున్నారు. ఈ హామీలతో ప్రజలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు."నన్ను గెలిపిస్తే ఐదో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తా... ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తా" అంటూ ఇచ్చిన హామీలు ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ఆయన స్పష్టమైన కార్యాచరణను ప్రజల ముందు ఉంచుతున్నారు.ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఫలితంగా వార్డు ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటూ చెయ్యి గుర్తుకే జై అంటూ నినాదాలు చేస్తున్నారు.గుజ్జుల కుమార్ ప్రచారానికి లభిస్తున్న అనూహ్య స్పందనతో ఐదో వార్డులో కాంగ్రెస్ జోరు మరింత పెరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతాలో మరో గెలుపు ఖాయమనే నమ్మకం కార్యకర్తల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

## భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు

### రూ. 5,000 కోట్ల దందాను పసిగట్టిన జిఎస్టీ ఇంటిలిజెన్స్

హైదరాబాద్,ఫిబ్రవరి9 హైదరాబాద్‌లో భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు అయ్యింది. ఫినటెక్ ముసుగులో రూ. 5,000 కోట్ల దందాను డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ పట్టుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో డొల్ల కంపెనీలతో కోట్లాది రూపాయల మళ్లింపు చేస్తున్నట్లు డీజీజీఐ గుర్తించింది. 5 వేల కోట్ల రూపాయలు టాక్సీ ఎగ్గొట్టి దుబాయ్‌కి మళ్లించినట్లు తేలింది. టెక్నాలజీని వాడిన హైదరాబాద్ వాసులు బ్యాంకులకే టోకరా వేశారు. ఓటీపీ లేకుండానే 5 వేల కోట్లు నిధుల బదలాయింపు జరిపారు. దుబాయ్ కేంద్రంగా 'మాస్టర్ మైండ్' కొనసాగింది.. హైదరాబాద్‌లో తీగ లాగితే కదిలిన డొంక కదిలింది.నిబంధనలకు విరుద్ధంగా రియల్ మనీ గేమింగ్.. జీఎస్టీ ఎగ్గొట్టేందుకు ఎస్క్రో ఖాతాల వినియోగించినట్లు డీజీజీఐ తెలిపింది. ఓషియానిక్ వెబ్ సొల్యూషన్స్, వెబ్‌విన్ సొల్యూషన్స్ అనే నకిలీ కంపెనీల ద్వారా నిధుల మళ్లించారు. వెబ్‌సైట్ల ద్వారా అక్రమ దందా సాగింది. బ్యాంకింగ్ వ్యవహారాలను దుర్వినియోగం చేసి, ఆడిట్‌కు దొరక్కుండా జాగ్రత్తపడ్డారు కేటుగాళ్లు. 'విగోఫిన్' డైరెక్టర్లు ప్రభు కుమార్, రాజశేఖర్ రెడ్డిలపై అధికారుల నిఘా పెట్టారు. ప్రధాన నిందితుడు దుబాయ్ నుంచి ఈ నెట్‌వర్క్‌ను నడిపిస్తున్నట్లు గుర్తించారు.

## రాజకీయంగా దెబ్బతీసే కుట్ర

### మహిళతో సంబంధంపై ఆర్జెడి నేత తేజ్‌ప్రతాప్




పాట్నా,ఫిబ్రవరి 9 అనుష్కా యాదవ్ అనే మహిళతో తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు, ఇప్పుడు ఆమెతో తాను కుమార్తెను కన్నట్లు వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్పెద్ద కుమారుడు, ఆర్జేడీ బహిష్కృత నాయకుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తెలిపారు. ఆర్జేడీ నేతలు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అనుష్కా యాదవ్ అనే మహిళతో తనకు సంబంధాలు ఉన్నట్లు వస్తున్న వార్తలపై తేజ్ ప్రతాప్ అభ్యంతరం తెలిపారు. ఆధారరహితంగా వదంతులు వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కుట్ర వెనక మహువా నియోజకవర్గ ఆర్జేడీ ఎమ్మెల్యే ముఖేశ్ రోషన్ ఉన్నాడన్నారు. తన సోదరుడు తేజస్వీ యాదవ్‌కు సన్నిహితులైన పలువురు ఆర్జేడీ నేతలు తన రాజకీయ జీవితాన్ని దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నారని చెప్పారు. అందులో భాగంగానే ఓ మహిళతో తనకు అక్రమ సంబంధం ఉన్నట్లు తప్పుడు వార్తలు సృష్టించి పార్టీ నుంచి బహిష్కరించేలా చేశారని తేజ్ ప్రతాప్ ఆరోపించారు. ఇప్పుడు ఆ మహిళకు కుమార్తె పుట్టినట్లు వస్తున్న వార్తలు తనను తీవ్ర వేదనకు గురి చేస్తున్నాయన్నారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్తానని తెలిపారు. తేజ్ ప్రతాప్ 2018లో బీహార్ మాజీ ముఖ్యమంత్రి దరోగా రాయ్ మనవరాలు ఐశ్వర్యను వివాహం చేసుకున్నారు.అయితే వీరి మధ్య విభేదాలు రావడంతో కొన్నేళ్లుగా విడిగా ఉంటున్నారు. ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల సమయంలో తేజ్ ప్రతాప్ ఫేస్‌బుక్‌లో ఆయన ఒక మహిళతో ఉన్న ఫొటో ప్రత్యక్షమైంది. ఆమె పేరు అనుష్క యాదవ్ అని, గత 12 ఏళ్లుగా తాము రిలేషన్‌లో ఉన్నట్లు ఆ పోస్టులో ఉండడంతో అది అప్పట్లో వైరల్‌గా మారింది. దీనిపై తేజ్‌ప్రతాప్ స్పందిస్తూ.. ఎవరో తన సోషల్ మీడియా ఖాతాను హ్యాక్ చేశారని అన్నారు. ఆ పోస్టులోని ఫొటో సైతం ఎడిట్ చేసినదేనని చెప్పారు. ఈ క్రమంలో ఇప్పుడు వారికి కుమార్తె పుట్టినట్లు వార్తలు రావడం గమనార్హం.

## తిరుమల లడ్డూ కౌంటర్లలో ఆన్‌లైన్ పేమెంట్

### క్యూఆర్ కోడ్‌తో విక్రయానికి యోచన


తిరుమల,ఫిబ్రవరి 9 శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు సులభంగా లడ్డూలు పొందేలా టీటీడీ ఆలోచనలు చేస్తోంది. లడ్డూ విక్రయ కేంద్రంలోని ప్రతి కౌంటర్ వద్ద యూపీఐ పేమెంట్‌కు అవకాశం కల్పించనుంది. దీంతో చిల్లర కోసం వెతుక్కునే పనిలేకుండా పోనుంది. అలాగే ఆన్‌లౌన్ పేమెంట్‌తో నగదు లెక్కింపు సమసయా తీరనుందని అంటున్నారు. ఏటా లడ్డూల విక్రయాలు భారీగా పెరుగుతున్నాయి. కౌంటర్ వద్ద భక్తులు నగదు చెల్లించి లడ్డూలు పొందుతున్నారు. శ్రీవారి ఆల యం వెనుకభాగంలోని లడ్డూ విక్రయ కేంద్రంలో గతేడాది కియోస్క్ యంత్రాలను టీటీడీ అందుబాటులోకి తెచ్చింది. ఇటీవల యూపీఐ పేమెంట్లు చేసే వారి సంఖ్య పెరిగిన క్రమంలో ఈ నూతన యంత్రాలను అందుబాటులో ఉంచింది. కావాల్సిన లడ్డూల సంఖ్య ఎంపిక చేసి యూపీఐ ద్వారా పేమెంట్ చేస్తే వచ్చే రశీదు ఆధారంగా కౌంటర్‌లో లడ్డూలు పొందవచ్చు. అయితే, ఈ యంత్రాల వద్ద ఇటీవల రద్దీ అధికం కావడం, యంత్రాల్లో సాంకేతిక ఇబ్బందులు, మళ్లీ లడ్డూల కోసం కౌంటర్ క్యూలైన్లలో నిలబడడం తదితర కారణాల నేపథ్యంలో కౌంటర్ల వద్దే పేమెంట్ క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. తద్వారా అదనంగా కియోస్క్ యంత్రాల ముందు నిలబడే అవసరం ఉండదని, నేరుగా కౌంటర్‌లోనే లడ్డూలు పొందవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఈ సర్వీసును ఇచ్చేందుకు ఓ బ్యాంక్ కూడా ముందుకు వచ్చినట్టు సమాచారం. తొలుత ప్రయోగాత్మకంగా కొన్ని కౌంటర్లలో ఈ విధానాన్ని అమలుచేసి వచ్చే ఫలితాలను బట్టి అన్ని కౌంటర్ల వద్ద ఏర్పాటు చేయాలని టీటీడీ అధికారులు ఆలోచిస్తున్నారు.

## ఐటి కంపెనీల్లో ఎఐ నిపుణుల నియామకాలు

### వీసా ఖర్చులకు వెనకాడని ప్రముఖ సంస్థలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి9 భవిష్యత్తు ఏఐదే అని అమెరికా టెక్ కంపెనీలు బలంగా నమ్ముతున్నాయి. భారీగా పెట్టుబడులు కుమ్మరిస్తున్నాయి. అంతేకాకుండా, ఈ రంగానికి చెందిన విదేశీ నిపుణులను హెచ్-1బీ వీసాల ద్వారా పెద్ద ఎత్తున నియమించుకుంటున్నాయి. వీసా ఫీజులు పెరిగినప్పటికీ అమెరికా టెక్ సంస్థలు అక్కడి కార్మిక శాఖకు వీసా పిటిషన్లు దరఖాస్తు చేసుకుంటున్నాయి. నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ (ఎన్ఎఫ్ఏపీ) సంస్థ జరిపిన అధ్యయనంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. అమెజాన్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్ యాపిల్ 2025 ఆర్థిక సంవత్సరంలో విదేశీయుల నియామకాల కోసం సమర్పించిన లేబర్ కండీషన్ అప్లికేషన్లలో(ఎల్‌సీఏ) మెజారిటీ ఏఐ సంబంధిత ఉద్యోగాలవే. ఫారినర్ల తరపున హెచ్-1బీ పిటిషన్‌ల దాఖలకు మునుపు కంపెనీలు ఎల్‌సీఏను దాఖలు చేస్తాయన్న విషయం తెలిసిందే. అమెజాన్ సమర్పించిన 60 శాతం ఎల్‌సీఏ దరఖాస్తులు ఏఐ సంబంధిత ఉద్యోగాల కోసమేనని ఎన్ఎఫ్ఏపీ అధ్యయనంలో తేలింది. మెటా ఎల్‌సీఏ దరఖాస్తుల్లో 58 శాతం, గూగుల్ ఎల్‌సీఏ దరఖాస్తుల్లో 71 శాతం ఏఐ సంబంధిత ఉద్యోగాలవేనని తెలిసింది. ఏఐ రంగంలో నిలదొక్కుకునేందుకూ అమెరికా సంస్థలు విదేశీ నిపుణులపై ఆధారపడుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఫోర్బ్స్ కథనం ప్రకారం, అమెరికన్ టెక్ కంపెనీలు ఇప్పటికే ఏఐపై భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే క్రమంలో ప్రతిభావంతులైన విదేశీ ఉద్యోగుల వీసా ఖర్చుల విషయంలో కూడా వెనకాడట్లేదు. ఖర్చులు తగ్గించుకునేందుకే కంపెనీలు హెచ్-1బీ వీసాదారులకు ఉద్యోగాలు ఇస్తాయన్న విమర్శ ఇకపై చెల్లుబాటు కాదని కూడా విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. 1990-2010 మధ్య కాలంలో అమెరికా ఉత్పాదకతలో 30 శాతం -50 శాతం స్టెమ్ రంగాలకు చెందిన విదేశీ నిపుణులు కారణమని కొందరు ఆర్థికవేత్తలు అంచనావేశారు.

# తిరుమలలో సొంత డెయిరీపై ఆలోచించాలి !



హైదరాబాద్, ఫిబ్రవరి9 తిరుమల పవిత్రతను కాపాడేందుకు తీసుకునే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుంది. ఎందుకంటే దాదపు ఏడాదిన్నరగా తిరుమల లడ్డూ కల్తీ చుట్టూనే రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో సిట్ దర్యాప్తు సాగుతోంది. ప్రత్యేక విచారణలు చేపట్టారు. మరో ఏకసభ్య కమిటీ వేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇక తిరుమల పవిత్రత దెబ్బతినకుండా, రాజకీయాలకు తావు లేకుండా కఠిన చర్యలకు అసవరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దృష్టి పెడితే మంచిది. తిరుమలలో తీసుకునే నిర్ణయాలను ఇప్పుడు ఎవ్వరూ ప్రశ్నించరు. భక్తులకు వసతి పెంచడం, సౌకర్యాలు పెంచడం, శీఘ్రగతిన దర్శనాలు కల్పించడంలో ప్రధాన నిర్ణయాలు జరగాలి. తిరుమలలో సామాన్యులకు సత్వర దర్శనం అన్నది కలగా మారింది. విఐపిల తాకిడి పెరుగుతోంది. స్వామిని దర్శించుకున్న వారే ఇంకా దర్శించుకుంటున్నారు. అలాగే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం జరగాల్సి ఉంది. లడ్డూలను తాటాకు బుట్టల్లో సరఫరా చేస్తామని గతంలో ప్రకటించినా అమల్లోకి రాలేదు. మంచినీటి సమస్యలు రాకుండా చూడాలి. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటుపై ఆలోచన చేయడం లేదు. ఇకపోతే తెలంగాణ నేతల సిఫార్సులపై విక్ష ఇంకా కొనసాగుతోంది. ఈ విక్ష తొలగిపోవాలి. తెలంగాణ నేతలను చిన్నచూపు చూడడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాంతా ప్రజలను అవమానపరుస్తోంది. తిరుమల కొండల్లో పచ్చదనం పెంచాల్సి ఉంది. అడువుల్లో సామాజిక వనాలు పెరగాలి. ఇవన్నీ వదిలేసి ఇంకా కల్తీ నెయ్యి వ్యవహారంతో టిడిపి కూటమి ఒకవైపు, వైకాపా నేతలు మరో వైపు అన్నట్లుగా విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం సరికాదు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో సాగుతున్న రాజకీయ ఘటనలు దిగజారుతున్న రాజకీయ విలువలకు పరాకాష్టగా మారాయి. తిరుపతి లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు జోక్యంతో సిబిఐ ఏర్పాటు చేసిన సిట్ నివేదిక బహిరంగ పరచకుండానే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ స్వంత వ్యాఖ్యానాలతో రాజకీయంగా లబ్ది పొందే చర్యలకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కొవ్వు అంటూ అధికార కూటమి చేసిన ప్రచారానికి ప్రాయశ్చితంగా యజ్ఞాలు, యాగాలు, పూజలకు వైసిపి నాయకులు తెరతీసారు. దీనికి పోటీగా లడ్డు కల్తీ చేసిన వైసిపి నేతలంటూ అనేక జిల్లాల్లో పేరు, ఊరు లేని బ్యానర్లు వెలిశాయి. పరస్పర విమర్శలతో మొదలై, హద్దులు దాటిన వ్యక్తిగత విమర్శలకు చేరి, దాడులకు, గృహ దహనాల వరకు ఆ వివాదం విస్తరించింది. తిరుపతి లడ్డు కోట్ల మంది ప్రజల విశ్వాసంతో ముడిపడిన సున్నితమైన అంశం. తమ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రసాదం పవిత్రంగా వుండాలని కోరుకుంటారు. అలాంటి లడ్డూలో ఆవు కొవ్వు, ఇతర జంతువుల కొవ్వుల లాంటివి కలిశాయని ముఖ్యమంత్రి చెప్పడంతో తక్షణం నిజానిజాలు తేల్చి దోషులకు శిక్ష వేసివుంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హిందూ మతానికి అపచారం జరిగిందంటూ కనకదుర్గమ్మ గుడి మెట్లు కడిగారు. ఇలా కాకుండా నిజాలు నిగ్గుతేల్చి దోషులను కోర్టు ముందు నిలబెట్టి ఉంటే బాగుండేది. అన్నింటికి మించి తిరుమల శ్రీవారు కోట్లకు పడగలెత్తారు. ఆయనకు వందలాది గోవులు కూడా ఉన్నాయి. నిజానికి చిత్తశుద్ది ఉంటే గోశాలలను విస్తరించి, సొంత డెయిరీ ఏర్పాటు చేసివుంటే పేచీ వచ్చేది కాదు. గోశాలలను పెంచి, డెయిరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్యా కొంత తీరుతుంది. నెయ్యి కల్తీ సమస్య ఉత్పన్నం కాదు. కల్తీ తీవ్రమైన ఆరోపణ కాబట్టి సంబంధిత అధికార సంస్థల ద్వారా నేరాన్ని నిరూపించి నిందితులకు శిక్షపడేలా చేయడం ప్రభుత్వ బాధ్యత. అందుకోసం నియమించిన సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. నివేదికలో ఏముందో ప్రకటించకుండానే మరో కమిటీ వేయడంలో అర్థం లేదు. నిజానికి కల్తీ నెయ్యి వ్యవహారం తిరుమల ప్రతిష్టను దెబ్బ తీసేందుకు జరిగిన కుట్ర అనడంలో సందేహం లేదు. హిందూ మతంపై దాడి అని అనడంలోనూ సందేహం లేదు. గతంలో జరిగిన రామతీర్థం, అంతర్వేది, దుర్గ గుడి విగ్రహాల విధ్వంసం, రథాలు కాలిపోవడం లాంటి విషయాలను ప్రస్తావించి ఇదంతా హిందూ మతాన్ని దెబ్బతీసి నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్ర అని పవన్ కళ్యాణ్ ఇప్పటికే ఆరోపించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల చర్యలు అంతిమంగా తమ రాజకీయ పబ్బం గడుపుకునేలా తయారయ్యాయి. ఈ సమస్యలనే ఇక ఇంతటితో ముగించాలి. తిరుమల శ్రీవారికి అవసరమైన ఆవునెయ్యిని పొందేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. తిరుమలలో డెయిరీ ఏర్పాటు చేస్తే మరీమంచిది. శాశ్వతంగా సమస్యకు పరిష్కారం దక్కగలదు. వేలకోట్లు వృధా చేసే బదులు శ్రీవారికి అవసరమైన నెయ్యి, పాలు, వెన్న, మీగడలను పొందేందుకు ఇదే సరైన సమయం. డబ్బులకు కొదవ లేదు. గోవులకు కొదవ లేదు. చంద్రబాబు హెరిటేజ్ నడిపిన అనుభవంతో తిరులమ శ్రీవారి కోసం ఓ మంచి డెయినీ ఏర్పాటు చేస్తే మంచిది. సుగంధ ద్రవ్యాలను కూడా కొండపై పండించే అవకాశలను పరిశీలించాలి. పూదోటలను విస్తరించాలి. ఆ దిశగా కూటమి నేతలు ఆలోచనలు చేయాలి. సమర్థులైన అధికారులు, బోర్డు ఛైర్మన్, సభ్యులు, ఉన్నప్పుడే ఇది సాధ్యం అవుతుంది. రాజకీయ తాబేదార్లకు బోర్డును అప్పగించినంతకాలం ఇది ఇది సాధ్యం కాదు. ఇకపోతే తిరుమల కల్తీ వ్యవహారాన్ని కోర్టుల తుది తీర్పుకు వదిలేయాలి. అప్పటి వరకు రాజకీయ విమర్శలకు దిగకపోవడం మంచిది.


# రాష్ట్ర ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి

- కేంద్ర నిధులపై ఒత్తిడి పెంచాలి
- బలవంతపు భూ సేకరణలు సరికాదు
- సిపిఎం నేతల డిమాండ్

విజయవాడ,ఫిబ్రవరి9 రాష్ట్రంలో కీలకమైన పోలవరం, రాజధాని నిర్మాణం, విశాఖ ఉక్కు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్రం నుండి ఎంత వరకు సాధించారో చెప్పాలని సిపిఎం నేతలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త నిధుల మాట పక్కనబెట్టి రాష్ట్రానికి హక్కుగా రావలసిన నిధులే రావడంలేదని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని అంటున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం నుండి పన్నుల వాటా రూపంలో రూ. 40,807.28 కోట్లు రావలసి వుండగా, డిసెంబరు వరకు వచ్చింది రూ. 28,846.67 కోట్లు అని, ఇందులో రావలసిన నిధుల్లో 30 శాతం రాలేదని ఆ ఆర్టీ నేతల వి. రాంభూపాల్ అభిప్రాయపడ్డారు. అలాగే గ్రాంట్ల రూపంలో రావలసిన రూ. 32,284.40 కోట్లలో కేవలం రూ. 8,771.67 కోట్లు అంటే 27.17 శాతం మాత్రమే వచ్చాయన్నారు. కేంద్రం నుండి రావలసిన నిధులు పూర్తిగా రాకపోవడం, రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ, సేవారంగాల్లో ఆశించిన అభివృద్ధి సాధించలేకపోవడంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజురోజుకు అప్పుల్లో కూరుకుపోతోంది. 2025-26 సంవత్సరానికి రూ. 33,185.97 కోట్ల లోటు వుంటుందని బడ్జెట్‌లో అంచనా వేయగా, 2025 డిసెంబర్ నాటికే రూ. 60,480.55 కోట్ల లోటుకు చేరింది. ఈ సంవత్సరం మూడున్నర లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంతో రాష్ట్రానికి సుమారు నాలుగున్నర వేల కోట్లు తగ్గిపోతాయి. ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్ రాష్ట్రాలకు ఇస్తున్న గ్రాంట్లను రద్దు చేసింది. దీనివల్ల రాష్ట్రానికి మరో రూ. 15 వేల కోట్లు తగ్గిపోతాయని అంచనా ఉందన్నారు. అదనపు నిధులు రాబట్టలేకపోగా, వస్తున్న వాటికే కోతలు పెడుతున్న కేంద్ర బిజెపిని నిలదీయకుండా ఏం చేస్తున్నారని అన్నారు. పారిశ్రామికవేత్తల కోసం కూటమి ప్రభుత్వం లక్షల ఎకరాల భూమిని కేటాయిస్తుంది. లక్షల కోట్ల పెట్టుబడులతో వేల పరిశ్రమలు కోట్ల ఉద్యోగాలు అంటూ పాలకులు ప్రచార హోరెత్తిస్తున్నారు. ఇదే తరహా ప్రచారాన్ని గత ప్రభుత్వం కూడా చేసింది. కంపెనీలకు అతి చౌకగా భూములు అప్పగించడానికి ప్రభుత్వం తహతహ లాడుతున్నది. తొంభై తొమ్మిది పైసలకే ఎకరం ఇవ్వడంపై మంత్రి లోకేష్‌ను విలేకరి ప్రశ్నిస్తే ఉచితంగా కూడా ఇస్తాం, తప్పేంటని గద్దించడం ఈ ప్రభుత్వ స్వభావాన్ని స్పష్టం చేసిందన్నారు. బలవంతపు భూ సేకరణను అనేక ప్రాంతాల్లో ప్రజలు ప్రతిఘటిస్తున్నారు. ప్రభుత్వం పోలీసుల ద్వారా అణచిపెట్టాలని చూస్తున్నది. ఉద్యమకారుల మీద పి.డి యాక్ట్‌ను కూడా ప్రయోగిస్తున్నది. ఇంత చేసినా పరిశ్రమలు వస్తాయో లేదో అనే సందిగ్ధం పాలకులను వెంటాడుతోందన్నారు. గతంలో చేసుకున్న ఒప్పందాల్లో పది శాతం కూడా అమలులోకి రాలేదు. ప్రజల కొనుగోలుశక్తి పెరగకుండా పెట్టుబడులు రావు, అలాంటి దిశగా ప్రభుత్వ విధానాలు అమలు చేయకుండా దానికి విరుద్ధంగా శాంతిభద్రతలకు విఘాతం చర్యలు అభివృద్ధికి ఎలా తోడ్పడుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గడువులు మారుతున్నాయే తప్ప పూర్తి చేసే పరిస్థితి కనిపించడంలేదు. మొదట్లో పునరావాసం సమస్యను పెద్దగా పట్టించుకోని ప్రభుత్వాలు ప్రజాఉద్యమ ఒత్తిడి మేరకు కొన్ని చర్యలు చేపట్టాల్సి వచ్చింది. ఈ సంవత్సరం కేంద్ర బ్జడెట్‌లో కేటాయించిన నిధులను బట్టి మరో పది సంవత్సరాలు గడిచినా పోలవరం పూర్తి అయ్యే అవకాశం లేదు. కూటమి అధికారంలోకి వచ్చిన మొదట్లో బనకచర్ల ప్రాజెక్టు గురించి చాలా హడావుడి చేశారు. ఇప్పుడు దాని ప్రస్తావనే లేకుండా పోయింది. సుమారు వెయ్యి కోట్లు ఖర్చు చేసిన రాయలసీమ ఎత్తిపోతల పథకం కొనసాగుతుందో లేదో చెప్పలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. వెలిగొండతో పాటు అనేక ప్రాజెక్టులు ఏళ్లు గడిచినా పూర్తి కావడంలేదు. వీటి కోసం ఉమ్మడిగా కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి నిధులు సాధించడానికి కృషి చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలని ఆయన అన్నారు.

## సర్ ప్రక్రియను అడ్డుకోవద్దు

### బెంగాల్ సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి9 బెంగాల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సర్' పక్రియకు అడ్డంకులు కల్పించే ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. ఏదైనా బెటర్‌మెంట్ చేయాల్సిన అవసరం వచ్చినట్లయితే తామే కల్పించుకుంటామని తెలిపింది. పశ్చిమబెంగాల్‌లో 'సర్' పక్రియను ఫిబ్రవరి 14 నుంచి 21వ తేదీ వరకూ మరో వారం పొడిగిస్తున్నట్టు పేర్కొంది. ఏవైనా ఆదేశాలు, స్పష్టత అవసరమైతే మేమే జారీ చేస్తాం. అంతేకానీ సర్ పక్రియను అడ్డుకోవడాన్ని మాత్రం అనుమతించం. అన్ని రాష్ట్రాలు దీన్ని అర్థం చేసుకోవాలి' అని సీజేఐ సూర్యకాంత్ స్పష్టం చేశారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాలు చేస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఎస్ఐఆర్ పక్రియలో 8,500 మంది ఆఫీసర్లు పాల్గొంటున్నట్టు విచారణ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు. ఈ పని ముందే చేసి ఉంటే తాము ఆమోదించి ఉండేవాళ్లమన్నారు. మైక్రో-అబ్జర్వర్ల స్థానంలో ఉపయోగించుకుంటున్న 8,000 మంది గ్రూప్-బి అధికారుల పేర్లు పంపడంలో ఎందుకు జాప్యం జరిగిందని బెంగాల్ ప్రభుత్వాన్ని సీజేఐ ప్రశ్నించారు. ఫిబ్రవరి 4న తాము ఆదేశాలిస్తే ఫిబ్రవరి 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకూ ఎందుకు పంపించలేదని మమతాబెనర్జీని ప్రస్తావిస్తూ ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తన వాదన వినిపిస్తూ, ఎన్నికల కమిషన్ ఎప్పుడూ బి-గ్రూప్ ఆఫీసర్లను అడగలేదని, అలాంటి రిక్వెస్ట్ కూడా ఎప్పుడూ చేయలేదని చెప్పారు. ఓటర్ల స్థానికతను నిరూపించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇవ్వడం లేదని బెంగాల్ ప్రభుత్వ న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. దీంతో డాక్యుమెంట్ల వెరిఫికేషన్, ఎన్నికల తుది జాబితా గడువును మరో వారం రోజుల పాటు ఫిబ్రవరి 21 వరకూ పొడిగిస్తున్నట్టు ధర్మాసనం పేర్కొంది.


## మృణాళ్ చుట్టూ పెళ్లి రూమర్లు



బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఈ రూమర్స్ మధ్య బాలీవుడ్ హీరో చేసిన పని హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఈ జంట ఒక ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్ధాంత్ గొడుగులో నింపుకుని తెచ్చిన పూలతో అకస్మాత్తుగా పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ నెటిజన్లను ఆకట్టుకుంది. అక్కడితో ఆగని సిద్ధాంత్, అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పైనా మరోసారి మృణాల్‌పై పూలు చల్లాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే చర్చలు మొదలయ్యాయి. అభిమానులు, నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఊహాగానాలు పెంచుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు కూడా కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు వచ్చినప్పటికీ మృణాల్ టీమ్ వాటిని ఖండించింది. అవి కేవలం పుకార్లేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఈ డేటింగ్ వార్తలు మాత్రం పూర్తిగా చల్లారలేదు. సిద్ధాంత్‌తో మృణాల్ తరచుగా కలిసి కనిపించడం కూడా కొత్త చర్చలకు దారితీస్తోంది. అయితే వీరిద్దరూ కలిసి సినిమా చేస్తున్న కారణంగా ప్రమోషన్లలో భాగంగానే కలుస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. 'దో దీవానే షెహర్ మే' చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుండగా, అడివి శేష్‌తో కలిసి నటించిన తెలుగు సినిమా 'డెకాయిట్' ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది.

## చరిత్ర సృష్టించిన స్కాట్లాండ్

**ఇటలీపై 207 పరుగుల భారీ స్కోర్**



టీ20 వరల్డ్‌కప్‌లో అనూహ్య ంగా అవకాశం దక్కించుకున్న పసికూన స్కాట్లాండ్ చరిత్ర సృష్టించింది. సోమవారం ఇటలీతో జరిగిన మ్యాచ్?లో స్కాట్లాండ్ 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్‌కప్ చరిత్రలో అరుదైన ఘనత సాధించింది. అదీనూ తాము ఈ టోర్నీలో ఆడిన రెండో మ్యాచ్‌లోనే ఈ రికార్డు కొట్టడం విశేషం. మరి ఆ రికార్డ్ ఏంటంటే ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ బ్యాటర్లు ధనాధన్ ఇన్నింగ్స్‌తో రెచ్చిపోయారు. ఓపెనర్ జార్జ్ మున్సీ (84 పరుగులు), బ్రెండన్ మెక్?ముల్లెన్ (41 పరుగులు, 18 బంతుల్లోనే), మైకెల్ లీస్క్ (22 పరుగులు, 5 బంతుల్లోనే) రఫ్పాడించారు. మిచెల్ జోన్స్ (37 పరుగులు) రాణించాడు. స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. దీంతో టీ20 వరల్డ్?కప్?లో 200ం పరుగులు చేసిన తొలి అసోసియేట్ టీమ్ (టెస్టు హోదా లేని జట్టు)గా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే యూఎస్?ఏ (197-3) రికార్డ్?ను బ్రేక్ చేసింది. 2024లో కెనడాపై యూఎస్?ఏ 197-3 స్కోర్ చేసింది. ఈ మ్యాచ్?కు ముందు ఇదే టీ20 వరల్డ్?కప్?లో అసోసియేట్ టీమ్ చేసిన అత్యధిక స్కోర్?గా ఉంది. తాజాగా ఆ రికార్డ్?ను స్కాట్లాండ్ బ్రేక్ చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, స్కాట్లాండ్? 73 పరుగుల భారీ తేడాతో నెగ్గి ఈ టోర్నీలో బోణీ కొట్టింది. 208 పరుగుల ఛేదనలో ఇటలీ 16.4 ఓవర్లలో 134 పరుగులు చేసింది. ఛేదనలో తొలి బంతికే ఓపెనర్ జస్టిన్ మోస్కా (0) లీస్క్ బౌలింగ్?లో ఔట్ అయ్యాడు. బెన్ మానేటి (52 పరుగులు) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. హ్రీ మానేటి (37 పరుగులు), జేజే సమ్స్ (22 పరుగులు) రాణించినా మాత్రమే రాణించారు.

# 14న పెద్ది సెకండ్ సింగిల్ విడుదల

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' పై ప్రేక్షకుల్లో రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' మ్యూజిక్ లవర్స్‌ను విపరీతంగా ఆకట్టుకుని ఆడియో ప్లాట్‌ఫామ్స్‌లో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు అందరి దృష్టి సినిమా నుంచి రాబోతున్న సెకండ్ సింగిల్ పై పడింది. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం సినిమాకు మరింత ప్రత్యేక ఆకర్షణగా మారింది. తాజా సమాచారం ప్రకారం, రెండో పాట ఒక పవర్‌ఫుల్







ఇంట్రడక్షన్ సాంగ్ గా ఉండనుందని తెలుస్తోంది. రామ్ చరణ్ పాత్రను గ్రాండ్‌గా ఎలివేట్ చేసే ఈ పాటకు ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అదిరిపోయే స్టెప్పులు డిజైన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సాంగ్‌లో చరణ్ మాస్ ఎనర్జీ, స్టైల్ అభిమానులను అలరిస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా స్వయంగా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఈ పాట గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సాంగ్ ఖచ్చితంగా ఒక బ్లాస్ట్ లా ఉంటుంది' అంటూ అభిమానుల్లో మరింత ఉత్సాహం నింపారు. వాస్తవానికి ఈ పాటను డిసెంబర్ చివర్లో విడుదల చేయాలనుకున్నప్పటికీ, పలు కారణాల వల్ల వాయిదా పడింది. ప్రస్తుతం ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్టు సమాచారం. అధికారిక ప్రకటన ఈ వారంలో వెలువడే అవకాశముందని సినీ వర్గాలు సూచిస్తున్నాయి. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. అదేవిధంగా కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, బాలీవుడ్ నటుడు దివ్యేందు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో కూడిన స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం భావోద్వేగాలు, యాక్షన్, సంగీతం మేళవింపుతో ఉండబోతోందని తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 30 న ఈ సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సాంగ్‌తోనే సినిమాపై భారీ హైప్ ఏర్పడగా, రాబోయే సెకండ్ సింగిల్ ఆ అంచనాలను మరింత పెంచేలా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఐసీసీ ముందు పాకిస్తాన్ గొంతెమ్మ కోరికలు

టి20 ప్రపంచకప్ 2026 ఘనంగా ఆరంభమైంది. ఈసారి 20 జట్లతో టోర్నీ జరుగుతోంది. తొలి రెండు రోజుల్లో పసికూన జట్లు పెద్ద జట్లను దాదాపుగా ఓడించేంత పని చేశాయి. పాకిస్తాన్‌ను నెదర్లాండ్స్.. భారత్‌ను అమెరికా.. ఇంగ్లండ్‌ను నేపాల్ హడలెత్తించాయి. పాకిస్తాన్, ఇంగ్లండ్ అయితే త్రుటిలో ఓటముల నుంచి తప్పించుకున్నాయి. ఒకపక్క టి20 ప్రపంచకప్ జరుగుతుంటే మరోపక్క.. భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌పై అనిశ్చితి ఇంకా నెలకొనే ఉంది. భారత్, పాకిస్తాన్ జట్లు గ్రూప్ 'ఎ'లో ఉన్నాయి. ఈ రెండు జట్ల మధ్య ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌ను తాము బాయ్‌కాట్ చేస్తున్నట్లుగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ మ్యాచ్ ఆర్థిక విషయాలతో ముడిపడి ఉంది. దాంతో షెడ్యూల్ ప్రకారమే భారత్, పాకిస్తాన్ మ్యాచ్ జరిగేందుకు ఐసీసీ కృషి చేస్తుంది. ఈ క్రమంలో ఐసీసీ మధ్యవర్తిగా.. పీసీబీ, బీసీసీఐల మధ్య సమావేశం జరిగింది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఆదివారం (ఫిబ్రవరి 08) ఐసీసీ ప్రతినిధులు లాహోర్‌లో పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌లో పాక్ ప్రభుత్వం తరపున పీసీబీ మూడు ప్రధాన డిమాండ్లను ఐసీసీ ముందు ఉంచింది. అయితే ఈ మూడు డిమాండ్లు పాకిస్థాన్ కోసం కాకుండా, టోర్నమెంట్ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్ కోసం ఉండటం గమనార్హం. బంగ్లాదేశ్‌కు నష్ట పరిహారం చెల్లించడం.



టి20 ప్రపంచకప్ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్‌కు నష్టపరిహారం చెల్లించాలంటూ పీసీబీ కోరింది. అంతేకాకుండా ఈ నష్టపరిహారాన్ని భారీ మొత్తంలో ఇవ్వాలంటూ డిమాండ్ చేసింది. ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ ఆడకపోయినా.. ఆ జట్టు ప్లేయర్లకు మ్యాచ్ ఫీజులను చెల్లించాలంటూ కోరిందని సమాచారం. ఇది కాస్త విడ్డూరంగా అనిపిస్తుంది. వారు ఆడకపోయినా ఆడినట్లుగా భావించి పార్టిసిపేషన్ ఫీజును చెల్లించడం ఏంటంటూ ఐసీసీ అధికారులు ముక్కున వేలేసుకున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఐసీసీ టోర్నీలను బంగ్లాదేశ్‌లో హోస్ట్ చేసేలా హామీ ఇవ్వాలని పాకిస్తాన్ కోరినట్లు సమాచారం. 2026 టి20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ తప్పుకోవడంతో ఐసీసీ ఆగ్రహంతో ఉంది. కొన్నేళ్ల పాటు బంగ్లాదేశ్‌లో ఎటువంటి ఐసీసీ టోర్నీలను నిర్వహించకూడదనే ఉద్దేశంలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ఈ డిమాండ్ చేయడం విచిత్రం. ఈ మూడు డిమాండ్లతో బంగ్లాదేశ్ ప్రజల దృష్టిలో హీరోల్లా నిలవాలనే ఉద్దేశంలో పాకిస్తాన్ ఉన్నట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. ఇదంతా రాజకీయ ఎత్తుగడలో భాగంగానే జరుగుతుంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీసుకుంటున్న నిర్ణయాలను ఆ దేశ ప్లేయర్లే ఒప్పుకోవడం లేదు. గతంలో మాదిరి పాకిస్తాన్‌తో మ్యాచ్ అంటే ఎగబడి చూసే అభిమానులు ఇప్పుడు లేరు. పాకిస్తాన్‌తో మ్యాచ్ కంటే కూడా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ లాంటి జట్లతో భారత్ ఆడుతుంటే చూసేందుకు అభిమానులు ఇష్టపడుతున్నారు. కాబట్టి.. పాకిస్తాన్ గొంతెమ్మ కోరికలను మన్నించకుంటేనే బాగుంటుంది. లేదటే ఐసీసీ మెడలు వంచినం.. అంటూ పాకిస్తాన్ ప్రచారం చేసుకోవడం ఖాయం.

# అమెరికా వీసా కష్టాలతో గాయపడ్డ సింహం

**ట్రైజర్ విడుదలలో నటదర్శకుడు తరుణ్ భాస్కర్**

నూతన తరహా సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. 'పెళ్లి చూపులు'తో టాలీవుడ్‌కు న్యూ ఏజ్ కథనం ఎలా ఉండాలో చూపించిన ఆయన, 'ఈ నగరానికి ఏమైంది' సినిమాతో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించారు. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ వరుస చిత్రాలతో బిజీ అవుతున్న తరుణ్ భాస్కర్ ఇప్పుడు 'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి కథానాయికలుగా నటించారు. దర్శకుడు పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ కలిపిన 'ట్రైజర్' ను తాజాగా విడుదల చేశారు. విడుదలైన ట్రైజర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. కామెడీ, వ్యంగ్యం, యాక్షన్ అంశాలను కలగలిపి సరదాగా రూపొందించినట్లు కనిపిస్తోంది. కథాంశం విషయానికి వస్తే? అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుంది. వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్టేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ ద్వారా అర్థమవుతోంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి. ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. అనే క్యాప్షన్ ద్వారా చిత్ర బృందం కథలో ఉన్న అంతర్గత భావాన్ని స్పష్టంగా చెప్పింది. వేసవి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి నిర్మాతలు సిద్ధమవుతున్నారు. వినోదంతో పాటు సమాజంలోని యువత సమస్యలను టచ్ చేస్తూ తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజయ్ దేవరకొండ పెళ్లిపై దర్శక, నటుడు తరుణ్ భాస్కర్ స్పందించారు. 'త్వరలో విజయ్ వివాహం అని తెలిసింది. మీరు వెళుతున్నారా?' అని అడగ్గా.. 'నాకు ఆహ్వానం అందలేదు. ఒకవేళ ఇన్విటేషన్ వస్తే మీకు వాట్సాప్‌లో ఫార్వాడ్ చేస్తా. కలిసి వెళదాం

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609